సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
ఆదివారం | 07 ఏప్రిల్ 2024 పేజీలు 16

## శాంతిగా, స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు నిర్వహించే బాధ్యత

# డిఇఒలు, ఎస్పీలదే

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలపైనే ఉంటుందని, అందుకు గాను ఇరువురు సమన్వయం, ఓర్పుతో వ్యవహరిస్తూ సమస్యలపై సమగ్ర అవగాహనలతో తక్షణమే స్పందిస్తూ పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయ ంనుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో ఎన్నికలను విజయవంతం నిర్వహించేం దుకు చేస్తున్న ఏర్పాట్లు, తీసుకుంటున్న చర్యలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలుపరిచే మిగతా 2లో

## పశ్చిమ ప్రాంత అభివృద్ధే

# మా లక్ష్యం


మాట్లాడుతున్న రాంపుల్లయ్యయాదవ్

- వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి
- గెలుస్తే కర్నూలు పార్లమెంటును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- మా ప్రత్యర్థి టీడీపీ కాదు... వైసీపీ
- రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- కాంగ్రెస్ వెంటే ప్రజలు
- ఏఐసీసీ అధ్యక్షురాలు షర్మిలా అడుగు జాడల్లో నడుస్తాం
- ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు కాంగ్రెస్ వైపే
- కాంగ్రెస్ పార్టీ కర్నూలు ఎంపీ అభ్యర్థి పి.జి.రాంపుల్లయ్యయాదవ్

**వై.పుల్లంరాజు, మేజర్‌న్యూస్**

కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలను అభివృద్ధే మా లక్ష్యం. వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తాం. మా ప్రత్యర్థి టీడీపీ కాదు.. వైసీపీనే. తమ పార్టీ గెలిస్తే కర్నూలు పార్లమెంటును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పి.జి.రాంపుల్లయ్యయాదవ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు కాంగ్రెస్ వైపు ఉన్నారు. రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పి.జి.రాంపుల్లయ్య యాదవ్‌తో మేజర్‌న్యూస్ విలేఖరి ఇంటర్వ్యూ. మిగతా 8లో

## శ్రీగిరిపై మోగిన

# ఉత్సవ భేరి

- శాస్త్రోక్తంగా ప్రారంభమైన ఉగాది మహోత్సవాలు
- ఐదు రోజుల పాటు వైభవంగా జరగనున్న వేడుకలు
- మహాలక్ష్మి అలంకారంలో శ్రీశైల భ్రమరీ, భృంగి వాహనంపై దర్శనమిచ్చిన స్వామిఅమ్మవార్లు





**శ్రీశైలం, మేజర్‌న్యూస్ :** ద్వాదశ జోతిర్లింగ క్షేత్రం,అష్టాదశ శక్తి పీఠం కలసి వెలిసిన శ్రీశైల క్షేత్రంలో ఉగాది మహోత్సవాలు వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఐదు రోజులు పాటు జరిగే ఉత్సవాలకు శనివారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అంకురార్పణ చేశారు. వేడుకల్లో పాల్గొనేం దుకు కన్నడ,మహారాష్ట్ర భక్తులు లక్షలాదిగా తరలి వస్తున్నారు.మొదటి రోజు శ్రీశైల భ్రామరి మహాలక్ష్మి అలంకారంలో దర్శనమివ్వగా, భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామిఅమ్మవార్లు భృంగి వాహనంపై భక్తులను అనుగ్రహించారు.ఉత్స వాల ప్రారంభం సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు దంపతులు, స్థానాచార్యులు, మిగతా 2లో

## అనుమతుల్లేని ఇటుకల బట్టీలు...

# అడ్డగోలు వ్యాపారాలు

- చర్యలు శూన్యం.. ట్రేడ్ అనుమతులు ఎక్కడ..!!
- కాలుష్య నివారణ చర్యలు ఏవి..?
- అనారోగ్యం... ఆందోళన తప్పని పట్టణవాసులు



**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఎక్కడా అనుమతులు ఉండవు.. అడుడ్డోలు వ్యాపారాలే వారికి తెలిసింది.. కాలుష్యం రేపుతూ పట్టణ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం.. వలస వ్యాపారులకు అండ దండలు ఎవరిస్తున్నారు. ఏళ్ల తరబడిగా తిష్ట.. ప్రభుత్వ ఖజానాకు గండి.. సొంత వ్యాపారాలతో అందలం.. ఎమ్మిగనూరు రాజకీయాలను శాసిస్తున్న వైనం.. ఒక ఇటుకల వ్యాపారులే అందలం ఎక్కుతున్నారు అంటే ఇక్కడ జరుగుతున్న జీరో బిజినెస్ ఎంత.. అదికారులు ధరల నియంత్రణ చేపట్టక పోవడం.. కార్మిక చట్టాలను చుట్టాలు చేసుకుని శ్రమ దోపిడే కాదు.. కాసుల దోపిడికి దారులు వేసుకున్నారు..

ఎమ్మిగనూరు పరిసర ప్రాంతాల్లో అడ్డగోలు వ్యాపారం జరుగుతుందంటే ప్రదానంగా ఇటుకల వ్యాపారం.. అనుమతులు లేకుండానే ఇష్టాను సారంగా మిగతా 2లో

ముస్లిం మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన

**వైసీపీ నాయకుడ్ని తరిమికొట్టండి**

వార్త 16లో

అభివృద్ధి ఎక్కడో చూపిస్తా..

**వస్తారా**

వార్త 16లో

పసుపు సైనికులు

సైకిల్ **స్పీడ్ పెంచాలి**

వార్త 16లో

**సూర్య @ 44**

వార్త 9లో

## ఎన్‌టీఆర్ మార్గంలోనే

# చంద్రబాబు పేదవారికి అండగా...


మైనారిటీ మహిళలతో మాటామంతీ కార్యక్రమంలో మాట్లాడుతున్న నారా భువనేశ్వరి

- వైసీపీ వేధింపులతో మైనార్టీ కుటుంబం ఆత్మహత్య
- ముస్లిం మహిళలకు దుల్హన్ పథకం రద్దు చేసిన వైసీపీ
- మైనారిటీ మహిళలతో నారా భువనేశ్వరి మాటామంతీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావు మార్గంలోనే చంద్రబాబు పేదవారికి అండగా నిలిచి అనేక పథకాలు అమలు చేశారని.. నంద్యాల అంటే నాకు గుర్తు కొచ్చేది చంద్రబాబును నంద్యాలలో అక్రమంగా అరెస్టు చేసిన మిగతా 5లో

సూర్య

ఆదివారం | 07 ఏప్రిల్ 2024

# శ్రీగిరిపై మోగిన ఉత్సవ భేరి

(మొదటిపేజీ తరువాయి)

అర్చకులు, వేదపండితులు, అధికారులు సంప్రదాయ బద్ధంగా ఆలయ ప్రాంగణంలోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేశారు. అనంతరం వేదపండితులు చతుర్వేద పారాయణలు చేసి వేదస్వస్తి నిర్వహించారు.అలాగే స్థానాచార్యులు లోకక్షేమాన్ని కాంక్షిస్తూ ఉత్సవ సంకల్పాన్ని పఠించారు.ఉత్సవాలు నిర్విఘ్నంగా జరగాలని మహా గణపతిపూజ జరిపించారు. అనంతరం చండీశ్వరునికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి అధికారులు,అర్చకులు కంకణాలను ధరించారు.రుత్వికు లకు దీక్షావస్త్రాలను అందజేశారు. అలాగే అఖండ దీపస్థాపన, వాస్తుపూజ, వాస్తు హోమం నిర్వహించారు. కలశస్థాపన, పంచావరణార్చనలు, జపానుష్ఠానాలు నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో విశేష కుంకు మార్చనలు, నవావరణార్చనల పూజలు జరిపించారు. ఉగాది మహోత్సవాలకు అంకురార్పణ చేశారు.

**మహాలక్ష్మి అలంకారంలో భ్రామరి**

ఉగాది మహోత్సవాల్లో భాగంగా మొదటిరోజు శ్రీశైల భ్రమరాంబాదేవి మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.మహాలక్ష్మి అలంకారంలోని అమ్మవారికి అలంకార మండపంలో ఉభయ దేవాలయాల ప్రధా నార్చకులు ప్రత్యేక పూజాహారతులిచ్చారు. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి పై రెండు చేతులలో పద్మాలను,కింది చేతులలో కుడివైపున అభయహస్తం,ఎడమవైపున వరముద్రతో దర్శనం ఇచ్చారు. మహాలక్ష్మి స్వరూపాన్ని దర్శిం చడం వలన శత్రుబాధలు నివారించబడి, సకల శు భాలు కలుగుతాయని భక్తుల నమ్మకం.





**కన్నడిగులతో కిటకిట..**

కన్నడ భక్తులతో శ్రీగిరి క్షేత్రం కిటకిటలాడుతోంది. ఉత్సవాలను పురస్కరించుకుని కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన లక్షలాది మంది భక్తులు శ్రీగిరి చేరుకుంటున్నారు. మహోత్సవాలను కనులారా తిలకించి తన ఇంటి ఆడపడుచు అయిన శ్రీభ్రమరాం బాదేవి అమ్మవారిని,మల్లికార్జున స్వామివా ర్లను దర్శించు కునేందుకు భక్తులు బారులు దీరుతున్నారు.క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, బిస్కెట్లు,పాలు నిరంతరం పంపిణీ చేస్తున్నారు. భక్తులందరికీ అలంకార దర్శనం మాత్రమే కల్పిస్తున్నారు. క్షేత్రంలో పలుచోట్ల కన్నడ భక్తులు తమతోపాటు తెచ్చుకున్న పల్లకీకి ప్రత్యేక పూజలు, భజనలు, తప్పెటవాయిద్యాల మధ్య రంగులు చల్లుకుంటు చిందులువేస్తూ మల్లన్నను కీర్తిస్తున్నారు. క్షేత్రం మొత్తం కన్నడ భర్తమయమైంది.

**భృంగివిహానంపై మల్లన్న విహారం..**

ఉగాది మహోత్సవాల్లో భాగంగా శ్రీభ్రమ రాంబా సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్లకు భృంగివాహనసేవ నిర్వహించారు. స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను భృం గివాహనంపై ఉంచి అలంకార మండపంలో పూజలు నిర్వహించారు.భృంగివాహనాధీశు లైన శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించడం వలన పనులలో ఏకాగ్రత లభిస్తుందని, పాపాలను హరించబడుతాయని భక్తుల విశ్వాసం, ఆనంతరం ప్రత్యేక అలంకీకృతులైన అమ్మవారికి, వాహనాధీశులైన స్వామిఅ మ్మవార్లకు పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. శంఖం, డమరకం, జేగంట కొమ్ము వాయిద్యం, కోలాటం, చెక్కభజన, జానపద, పగటి వేషాల ప్రదర్శన, తప్పెటచిందు, కర్ణాటక జాంజ్, డోలు విన్యాసాలు, వీరగాసీ, జానపదడోలు, నందికోలు, కంచుడోలు మొదలైన కార్యక్రమాలు గ్రామోత్సవానికి మరింత వన్నె తెచ్చాయి. స్వామిఅమ్మవార్లను భక్తులు కన్నులారా దర్శించి కర్పూర నీరాజనాలు సమర్పించారు.



**శ్రీశైలంలో నేడు**

ఉగాది మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆదివారం భ్రమరాంబాదేవికి మహాదుర్గ అలంకారం ,భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు కైలాస వాహ నసేవ నిర్వహించనున్నారు. అనంతరం గ్రామోత్సవాన్ని నిర్వహిస్తారు.

### శాంతిగా, స్వేచ్ఛగా, న్యాయంగా

# ఎన్నికలు నిర్వహించే బాధ్యత డీఈవోలు, ఎస్పీలదే

(మొదటిపేజీ తరువాయి)

అంశాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాటాల్డుతూ వచ్చే ఎన్నికల్లో ఎటువంటి హింసకు, రీపోలింగ్‌కు తావు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. గంజాయి, లిక్కర్, నగదు, ఉచిత అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఉంచాలని, రాష్ట్రాల సరిహద్దులు, జిల్లాల సరిహద్దులో ఉంటే చెక్ పోస్టలలో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇంటింటి ప్రచారానికై ముందస్తుగా అనుమతి విషయంలో తగిన వివరణకై భారత ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపడమైందని, అయితే ఈ అంశంలో తగిన వివరణ అందేలోపు ఇంటింటి ప్రచారానికి సంబంధించి ముందస్తు సమాచారాన్ని సంబంధింత ఆర్‌ఓకు, సంబంధిత పోలీసుస్టేషన్‌కు ఇస్తే చాలు అనే విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలని, తమ కార్యాలయం నుంచి పంపించే ఫిర్యాదులపై జిల్లా స్థాయిలోనే సమగ్రమైన విచారణ జరిపి చర్యలు తీసుకున్న తదుపరి మాత్రమే నివేదిక పంపాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌జి.సృజన, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

# వృద్ధుడి మరణానికి కారణం చంద్రబాబే



నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు మండంలోని బి.తాండ్రపాడు గ్రామంలో పింఛన్ కోసం కార్యాలయం చుట్టూ తిరిగి ఎండ తీవ్రత వల్ల అయ్యన్న అనే వృద్ధుడు మరణించాడని తెలుసుకున్న కోడుమూరు వైసీపీ అభ్యర్థి ఆదిమూలపు సతీష్ భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెన్షన్ డబ్బులు ఇంటి వద్దరకు వాలంటీర్ల ద్వారా రాకుండా అడ్డుకొని వృద్ధులకు, వికలాంగులకు తీవ్ర ఇబ్బందులకు గురి కావడానికి చంద్రబాబే కారణమన్నారు. నెహెమియా, వాసు, రేమట సంతప్‌కుమార్, లక్ష్మన్న, హనోక్ ఆయన వెంట ఉన్నారు.

# ఆదోనిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

### –ఎంఐఎం అధ్యక్షుడు ఉమ్మి యూసూఫ్

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** ఆదోనిలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ఎంఐఎం అధ్యక్షుడు ఉమ్మి యూసూఫ్ పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ ఇంచార్జీ నీలకంఠప్పఅధ్యక్షతన ఎంఐఎం అధ్యక్షుడికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఇంచార్జీ నీలకంఠప్ప మాట్లాడుతూ, దేశంలో కాంగ్రెస్ పార్టీ సంక్షేమం, అభివృద్ధి చూసి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. కులమతాలకతీతంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమం అందిస్తుందని, బిజెపి కులాల, మతాల పేరిట ఓట్లు అడుక్కుంటుందని, స్వాతంత్ర్యం గాంధీ కుటుంబం ప్రాణాలు అర్పించిందన్నారు. భారత్ జోడోయాత్ర, న్యాయయాత్ర దేశంలో బిజెపి అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను తెలుసుకునేదానికి రాహుల్ గాంధీ భారత్ జోడో, న్యాయ యాత్ర నిర్వహించారన్నారు. బిజెపి 400 సీట్లు వస్తుందని చెప్పడం సిగ్గుచేటని దుయ్య పట్టారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులను సీబీఐ ఈడి ద్వారా కాంగ్రెస్ నాయకులను ఇబ్బందులకు గురి చేయడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షుడు దిలీప్ దోకా, కాంగ్రెస్ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు, పట్టణ అధ్యక్షుడు సాయినాథ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు మాణిక్య రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీనిత్, నూర్ అహ్మద్, నిస్సార్ అహ్మద్, ఇర్ఫాన్, రామన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# జొన్నగిరిలో కొత్తగా తాగునీరు బోరు ఏర్పాటు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. జొన్నగిరి గ్రామ సమీపంలోని చెరువులో వర్షపునీరు నిల్వ ఉండకపోవడంతో గ్రామంలోని ప్రజలకు మంచినీరు సరఫరా చేసే బోర్లలో భూగర్భజలాలు అడుగంటిపోయాయి. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడింది. దీంతో గ్రామానికి చెందిన విద్యావంతులు, యువకుడు మిద్దె వెంకటేష్ తన సొంత డబ్బులతో బోరు వేయించారు. ఈ బోరులో పుష్కలంగా నీరు పడ్డాయి. అలాగే రెండు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని గ్రామస్తులకు సరఫరా చేస్తున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్‌యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు మంచినీళ్లు అందించేందుకు రూ.70వేలతో కొత్తగా బోరు వేయించడం జరిగిందన్నారు. ఈ బోరును గ్రామ పంచాయతీకి అందిస్తానన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుడా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాలన్న, రవియాదవ్, పుల్లన్న, మల్లికార్జున, లక్ష్మినారాయణ, రామక్రిష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



బోరును ప్రారంభిస్తున్న మిద్దె వెంకటేష్‌యాదవ్



బాధితులకు వంట సామాగ్రి అందజేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

### అగ్నిప్రమాద బాధితులకు చేయూత అందించిన

# రెడ్‌క్రాస్ సభ్యులు

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** మండలంలోని కడమల కాల్వ గ్రామంలో ఈ నెల 1వ తేదిన జరిగిన అగ్ని ప్రమాదంలో ఎస్సీ కాలనీకి చెందిన ఐదు కుటుంబాలకు ఇండియన్ రెడ్‌క్రాస్ సభ్యులు చేయూతను అందించారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మెన్ దస్తగిరి మండల సభ్యులు శ్రీనివాసులు, షరీఫ్ తదితరులు కడమలకాల్వ గ్రామంలో బాధితులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి ఇంటి వంట సామాగ్రి హైజిన్ కిట్స్, దుప్పట్లు, టార్పలిన్ పట్టలు అందజేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. వీరితో పాటు సభ్యులు మోహన్, సుబ్బరాయుడు, నారాయణ, రామకృష్ణ, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేని ఇటుకల బట్టీలు ...

## అడ్డుగోలు వ్యాపారాలు

(మొదటిపేజీ తరువాయి)

ధరలకు రెక్కలు తొడిగి ఇంటినిర్మాణదారులను వెన్ను విరుస్తున్నారు.. ఉచితంగా దోచేస్తున్న చెరువుమట్టి.. ఏలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్న వ్యాపారులు ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు.. రేయింబవళ్లు ఇటుకల బట్టీలకు అంటించిన నిప్పుతో పట్టణం అంతా పొగపోగేసి వ్యాపిస్తుంది.. దీంతో ప్రజల ఆరోగ్యంపై దెబ్బపడుతుంది.. ఇంత జరుగుతున్న పట్టణ పాలనా అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదు.. దీంతో దగ్గుతో పాటు హస్తమా రోగులు పెరిగి పోతున్నారు..

**★ కూలీల శ్రమ .. వినియోగదారుల దోపిడి**

ఎమ్మిగనూరు ప్రాంతంలో నెలకున్న ఇటుకల బట్టీల్లో గుజరాత్, రాజస్థాన్, బీహార్ కూలీలు వచ్చి చేరుతుంటారు.. వారికి ఎలాంటి వేతన చట్టం అనుకూలంగా కూలీలు అందించ కుండా శ్రమను దోచేయ్యడం ఇటుకల బట్టీల వ్యాపారులకు చెల్లుతుంది.. ఎర్రని ఎండల కాలంలో వారు పనులు చేపట్టడం జరుగుతుంది.. ఎలాంటి అనారోగ్య పరిస్థితులు వచ్చినా కార్మికుల కూలీల నుండి ఖర్చు చేసుకోవాల్సిందే.. ఇలా శ్రమ దోపిడితోనే కాక వినియోగదారుల నడ్డి




విరచడం పరపాటిగా మార్చుకున్నారు.. డిమాండ్ బట్టి ఇటుక రేలు ఉండటం చూవాం కాని ఇక్కడ అందుకు విరుద్ధం వ్యాపారాలు లేవనే సాకుతో ఇటుకకు 2 రూపాయలు పెంచి అమ్మిన దాకలాలే ఎక్కవ.. ఇదేంటని ప్రశ్నిస్తే .. చెరువు మట్టికి స్థానిక నాయకులకు కప్పం కడుతున్నాం అని వివరిస్తున్నారు.. అంటే మట్టి తవ్వకాలకు మైనింగ్ అధికారుల అనుమతులు వారికొద్దు అన్నట్లు వ్యవహరిస్తున్నారు..

**చర్యలు తప్పవు.. మున్సిపల్ కమీషనర్**

ఇటుకల బట్టీల నుండి వస్తున్న కాలుష్యం.. ట్రేడ్ అనుమతులు గురించి మున్సిపల్ కమీషన ర గంగిరెడ్డిని మేజర్‌న్యూస్ వివరణ కోరగా ఇటుకల బట్టీల నుండి వస్తున్న కాలుష్యంపై పర్యావరణ శాఖకు నివేదిక అందించడం జరుగుతుందన్నారు. అనుమతులు లేని బట్టీలపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరణ అందించారు.

# విద్యుదాఘాతంతో ఎలుగుబంటి మృతి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది సమీపంలోని తెలుగుగంగ ప్రధాన కాలువ వద్ద ఉన్న అరటి తోటలో విద్యుదాఘాతంతో ఎలుగుబంటి మృతి చెందినట్లు డిఆర్ఓ హైమావతి తెలిపారు. శనివారం ఆమె తెలిపిన వివరాల మేరకు రైతు తన పొలం వద్ద విద్యుత్ తీగలను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా ఉంచడంతో అటుగా వచ్చిన ఆ ఎలుగుబంటి విద్యుత్ తీగలు తగిలి మృతి చెందినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహానంది పర్యావరణ కేంద్రం వద్ద రేంజర్ దినేష్‌కుమార్‌రెడ్డి, విఆర్ఓలు సురేంద్రనాథ్, శివప్రసాద్ సమక్ష్యంలో పంచనామా నిర్వహించి తిమ్మాపురం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.కరుణాకర్‌తో పోస్ట్‌మార్టం నిర్వహించామని అన్నారు. సాయంకాలం దహన సంస్కారాలు నిర్వహించామని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నామని నిందితులను త్వరలో అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నల్లమల అడవి


ఎలుగుబంటికి పోస్టుమార్టం నిర్వహిస్తున్న దృశ్యం

ఆనుకుని ఉన్న పొలాల రైతులు వన్యప్రాణుల పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. వాటికి హాని కలిగితే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## ఆటోడ్రైవర్ నిజాయితీతో
# బంగారు ఆభరణాలు పోలీసులకు అప్పగింత



**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఆదోని నుండి ఆస్పరి వచ్చే ఆటోలో రూ. 2.50లక్షల బంగారు ఆభర ణాలు మహిళా శోభా పొగొట్టు కొంది. శోభ తన పిల్లలతో ఆటో దిగే క్రమంలో తన హ్యాండ్ బ్యాగును మరిచి వెళ్లిపోయింది. ఆటోలో ఉన్న హ్యాండ్ బ్యాగ్ ఆటో డ్రైవర్ ఆస్పరి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగా, ఆస్పరి సిఐ సదరు మహిళను పిలిపించి ఆమె సమక్షంలో బ్యాగును పరిశీలించగా, 2.50లక్షల విలువైన బంగారు ఆభరణాలను, కొంత నగదు ఉంది. సదరు బంగారు, డబ్బు ఉన్న బ్యాగును బాధితురాలికి అందజేశారు.

## నల్లగుండ్లలో
## పెద్దమ్మ అవ్వ నూతన
# ఆలయం ఏర్పాటు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని నల్లగుండ్ల గ్రామంలో పెద్దమ్మ అవ్వ నూతన ఆలయాన్ని గ్రామస్తులు నిర్మించారు. ఆలయంలో ఈ నెల 12న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. 10వతేదీ నుంచి ఆలయంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమై 12తేదీన పెద్దమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్ట చేపట్టారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్వహకులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

# నిందితుడు పరార్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా కోడుమూరు సెబ్‌పోలీసులు కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకొని జడ్జి ముందు హాజరుపరుస్తుండగా హరీష్ అనే వ్యక్తి పరారయ్యాడు. శుక్రవారం కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కడగందొడ్డి గ్రామానికి చెందిన హరీష్ అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక నుంచి మద్యం సరఫరా చేస్తుండగా కోడుమూరు సెబ్ పోలీసులు అదుపులోకి రూ.10లక్షలు విలువ చేసే మద్యం, వాహనాన్ని స్వాధీన ంచేసుకున్నారు. ఆ వ్యక్తిని అరెస్టు చేసి శుక్రవారం రాత్రి కర్నూలు ఎక్సైజ్ ప్రొహిబిషన్ కోర్టు ముందు హాజరుపరిచేందుకు కోడుమూరు సెబ్ పోలీసులు తీసుకరాగా కానిస్టేబుళ్లు విరూపాక్షిరెడ్డి, శంకర్‌లను తోసేసి పరారవుతుండగా పోలీసులు అతన్ని పట్టుకొని అరెస్టు చేసి సబ్‌జైలుకు తరలించారు. అతడిని తప్పించేందుకు వచ్చిన రాజు, నాగరాజు, సూర్యభగవాన్‌ను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలిచారు.

# కలిసికట్టుగా ఉంటే టిడిపి గెలుపును ఆపలేరు

**దేవనకొండ మేజర్ న్యూస్ :** ఆలూరు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు,కార్యకర్తలు కలిసికట్టుగా ఉంటూ ముందుకెళితే టిడిపి గెలుపును ఏ శక్తి ఆపలేదని నియోజకవర్గ ఇన్చార్జీ వీపభద్ర గౌడ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి రంగా కళ్యాణ మండపంలో కూటమి మండల నాయకులతో కలిసి ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఆలూరు నియోజకవర్గంలో టిడిపి ఓటు బ్యాంకు బలంగా ఉన్నప్పటికీ టిడిపి జెండా ఎగరకపోవడానికి ప్రధాన కారణం మనలో ఉన్న ఐకమత్య లోపమేనన్నారు.కాబట్టి ఈ సారైనా ప్రతి ఒక్క నాయకులు,కార్యకర్తలు ఐకమత్యంగా ఉంటూ ఆలూరులో టిడిపి జెండా ఎగురవేసేందుకు పాటు పడాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారనే విసయాన్ని గుర్తించుకోవాలన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాజధానితో పాటు పోలవరం కూడ పూర్తి చేసి నిరుధ్యోగ సమస్యలను


మాట్లాడుతున్న వీరభద్ర గౌడ

పరిష్కరించాలంటే అది చంద్రబాబుతోనే సాద్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల క న్వీనర్ విజయభాస్కర్ గౌడ్,బిజెపి కన్వీనర్ బోడా రవికుమార్, మల్లికార్జున గౌడ్, రామారావు నాయుడు, మల్లయ్య, బడిగింజల రంగన్న, మలకన్న, రామచంద్ర నాయుడు, కప్పట్రాళ్ల మల్లికార్జున, రాజగోపాల్ గౌడ్, వెలమకూరు భాస్కర్, వెంకటేష్. జనసేన నాయకురాలు సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గాజులపల్లి చెక్‌పోస్ట్ వద్ద నగదు స్వాధీనం


గాజులపల్లి చెక్‌పోస్ట్ వద్ద స్వాధీనం చేసుకున్న నగదును చూపుతున్న పోలీసులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని గాజులపల్లి చెక్‌పోస్ట్ వద్ద నగదు స్వాధీనం చేసుకున్నట్లు మహానంది ఎస్సై నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. శనివారం ఫ్లైయింగ్ స్క్వాడ్ విధులలో భాగంగా తనిఖీలు నిర్వహించగా ఎలాంటి రశీదులు లేకుండా తీసుకెళ్తున్న నగదును స్వాధీనం చేసుకున్నారు. నంద్యాల నుంచి గిద్దలూరు వైపు వెళ్తున్న రెండు వాహనాలలో రూ. 5.02 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. ఒక వాహనంలో రూ. 2.14 లక్షలు, మరో వాహనంలో రూ. 2.88 లక్షలు స్వాధీనం చేసుకుని పంచనామా అనంతరం ట్రెజరీకి తరలించామని అన్నారు. బాధితులు పూర్తి స్థాయి రశీదులు చూపితే తిరిగి నగదు చూపుతామని అన్నారు. బర్రెల వ్యాపారస్తులమని బాధితులు తెలిపారని పోలీసులు తెలిపారు.



# గడ్డివాములు దగ్ధం
## - రూ.4 లక్షలు ఆస్తినష్టం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో శనివారం నాలుగు గడ్డివాములు, వంద పైపులు ప్రమాదవశాత్తు కాలిబూడిదయ్యాయి. హబీబ్‌ఖాన్, దివాన్‌సాహెబ్, ఆయూబ్‌ఖాన్‌కు చెందిన నాలుగు గడ్డివాములు, 100పైపులు కాలిపోయాయి. రూ. 4లక్షల వరకు నష్టపోయామని బాధితులు వాపోయారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందో తెలియరాలేదు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పిన గడ్డివాములు పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.


కాలిపోయిన గడ్డివాములు

# అమరవీరునికి నివాళులు


నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన సీఆర్‌పీఎఫ్ జవాన్ చంద్రమౌళీశ్వరరెడ్డికి శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సీఆర్‌పీఎస్ అసిస్టెంట్ కమాండెంట్ మల్లె శివనాగరాజు, తహసీల్దార్ నటరాజ్, కల్లూరు తహసీల్దార్ మునివేలు, ఎంపీడీవో మల్లీశ్వరి, గ్రామ సర్పంచ్ నాగేశ్వరమ్మ, ఓర్వకల్లు ఏఎస్ఐ గౌస్, జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం రామచంద్రారెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఓర్వకల్లు గ్రామానికి చెందిన సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ చంద్రమౌళీశ్వరరెడ్డి 2010లో నిర్వహించిన దండేవాడ నక్సలైట్ల కాల్పుల్లో వీర మరణ పొందారన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికులకు జోహర్ అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళీశ్వరరెడ్డి కుటుంబ సభ్యులు, శంకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఎలుగుబంటి వేటగాళ్లు అరెస్ట్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఎలుగుబంటిని చంపి దానికి సంబం ధించిన శరీర బాగాలను తీసుకెళ్తుం డగా అటవీ శాఖ అధికారులు నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి ఎలుగు బంటి శరీర భాగాలను స్వాధీనం చేసుకున్నట్లు రేంజర్ పట్టాభి తెలిపారు. రేంజర్ పట్టాభి వివరాల మేరకు శుక్రవారం తెల్లవారు జామున వచ్చిన రహస్య సమాచారం మేరకు అటవీ క్షేత్రాధికారి సిబ్బందితో కలిసి పట్టణ శివార్లలో గల సూర్య గార్డెన్ లాడ్జిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి ఎండబెట్టిన ఎలుగుబంటి పురుషాంగ భాగంతోపాటు ఇతర అవయవాలను, బైక్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. గత పది రోజుల క్రితం విద్యుత్ వైర్లతో ఎలుగుబంటిని చంపిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిం దన్నారు. కొత్తపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన నెత్తికొప్పుల ఏసురత్నం, మూల శిఖామణి, నెత్తికొప్పుల సాయికుమార్, కొక్కెరంచ గ్రామానికి చెందిన వడ్డెమాను సద్గుణ రావులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. వీరిని ఆత్మ కూరు కోర్టులో హాజరపరిచినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఎఫ్ఎస్ఓ నాగేశ్వరావు, గురువయ్య, బీట్ ఆఫీసర్ సాహెబ్ పీరా, టి. రాంబాబు, పాములేటి, కృష్ణకాంతులు పాల్గొన్నారు.


వేటగాళ్ళను అదుపులోకి తీసుకున్న అటవీ శాఖ అధికారులు

## నరసింహులు కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి



**కల్లూరు మేజర్ న్యూస్:** పాణ్యం నియోజవర్గం,కల్లూరు అర్బన్ 37వ వార్డ్,ఉల్చాల రోడ్డు సెంటర్ కి చెందిన టీడీపీ అభిమాని నరసింహులు కొన్ని నెలల క్రితం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందిన విషయం అందరికి విధితమే... ఈ నేపథ్యంలో శనివారం నరసింహులు కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు భరోసా పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరుచరిత రెడ్డి,టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్,టిడిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం | 07 ఏప్రిల్ 2024

# ఇల కైలాసం.. కన్నడమయం...!

- మల్లన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు
- నల్లమల అటవీమార్గంలో పాదయాత్రగా తరలివస్తున్న కన్నడిగులు
- ప్రణమిల్లుతోన్న కన్నడిగులు.. కిటకిటలాడుతోన్న శ్రీగిరి వీధులు



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** ఇల కైలాసం శ్రీశైలం కన్నడమయమైంది. క్షేత్రంలో కన్నడ భక్తుల సందడి నెలకొంది. ఉగాది మహోత్సవాలను పురస్కరించుకుని మల్లన్న స్పర్శదర్శనాన్ని నిలిపివేశారు. శనివారం నుండి ఈనెల 10 ఉత్సవాలు ముగిసే వరకు భక్తులందరికీ అలంకార దర్శనమే. పాదయాత్రగా భక్తులు తండోప తండాలుగా శ్రీగిరికి తరలివస్తున్నారు. కర్ణాటక, మహా రాష్ట్రలోని పలు ప్రాంతాల నుంచి కన్నడిగులు శ్రీశైలానికి పాదయాత్రతో తరలివస్తున్నారు. ఆత్మకూరు నుంచి వెంకటాపురం చేరుకుని అక్కడి నుంచి దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో పాద యాత్రగా తరలి వస్తున్నారు. మఠంబావి, పెద్దచెరువు, భీమునికొలను, కైలాసద్వారం అక్కడి నుంచి హఠకేశ్వరం, సాక్షిగణపతి మీదుగా శ్రీశైలం చేరుకుంటున్నారు. మల్లికార్జున స్వామి స్వరూపంగా భావించే పల్లకీని మోసుకుంటూ ఉదయం సాయంత్రం పల్లకీ(కంభి)కి ప్రత్యేక పూజలు నిర్వహిస్తు న్నారు. హే మల్లయ్య హే. శివనామస్మరణ చేసుకుంటూ భక్తులు శ్రీగిరి చేరుకుంటున్నారు.





**మల్లన్న దర్శనానికి బారులు తీరిన భక్తులు**

శ్రీగిరిపై ఉగాది ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. దీంతో వేలాదిగా కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు తరలివచ్చారు. వేకువజామునే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు మల్లన్న దర్శనానికి బారులు తీరు తున్నారు. తమ ఇంటి దైవం భ్రమరాంబా దేవిని, తమ అల్లుడిగా భావించే మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని తన్మయత్వం చెందుతున్నారు. ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు పూర్తిగా నిండి పోతున్నాయి. భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగుతోంది. క్యూల్లలో, ఉచిత కంపార్ట్మెంట్లలో వేచివున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థాన అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. దేవస్థానం ఈవో పెద్దిరాజు ప్రత్యేక దృష్టి సారించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులకు తగు ఆదేశాలను జారీ చేస్తున్నారు.



---

### జగనన్నతోనే రాష్ట్రం అభివృద్ధి

## మరోసారి జగనన్నను గెలిపిద్దాం



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** జగనన్నతోనే రాష్ట్రం అభివృద్ధి అని మరోసారి జగనన్నను గెలిపించేలా ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కల్లూరు అర్బన్ పరిదిలోని 41వ వార్డ్, ప్రాంతంలో ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇల్లుళ్లు తిరిగి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రతి పేదవారికి న్యాయం జరిగిందన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, పింఛన్ లు వంటి పథకాలతో ప్రజాభివృద్ధికి దోహద పడిందన్నారు. కావున ఎన్నికల్లో వైసీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి, వేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పోరేటర్ గాజుల శ్వేతారెడ్డి, దండు లక్ష్మి కాంత్ రెడ్డి, వైసీపీ నాయకులు కవికాంత్ రెడ్డి, వీరయ్య, శివ శంకర్ రెడ్డి, భీమేష్ రెడ్డి, గంగులు, ప్రతాప్ రెడ్డి, నల్లబోతుల గోపాల్, చిన్న మాధవస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ను గద్దె దించడానికి సిద్ధం అవ్వండి

### నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి



లొద్ది పల్లె గ్రామంలో మాట్లాడుతున్న బైరెడ్డి శబరి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** సైకో వైయస్ జగన్మోహన్ రెడ్డిని గద్దె దించడానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి అన్నారు. శనివారం మండల పరిధిలోని సోమయాజుల పల్లె లోద్దీపల్లె గ్రామాలలో బాబు సూర్యుడి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని యువతకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మోసం చేశారని చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని అభివృద్ధి చేయగల సమర్థమైన నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా గౌరీ చరిత రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వైసీపీ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పండి అని తెలియజేశారు. అంతకుముందు నన్నూరు గ్రామంలో కాలి బూడిద అయిపోయిన గడ్డివాముల రైతులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సోమయాజుల పల్లె టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ నాగ శేషులు లొద్దిపల్లె గ్రామ టిడిపి నాయకులు పరమేశ్వర్ రెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి పెద్ద గిడ్డయ్య నిరంజన్ రెడ్డి జనార్దన్ రెడ్డి ఎర్రమళ్ళ జీవన్ గౌడ్ కర్రెన్న నాగ స్వామి వెంకటస్వామి హుస్సేనయ్య బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఏ ఆపద వచ్చిన నేను మీకు తోడుంటా



పరామర్శిస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** ఏ ఆపద వచ్చిన నేను మీకు తోడుగా ఉంటానని కోడుమూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆది మూలపు సతీష్ అన్నారు. సి.బెళగల్ మండలం బ్యాతొలి గ్రామానికి చెందిన దేవరాజు అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఆయన వెంటనే ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న దేవరాజును పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## సూపర్ సిక్స్ పథకాలతో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ

### - గౌరుచరిత రెడ్డి



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో బాబు షఉరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అని గౌరీ చరిత రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మీది వేముల గ్రామంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డోర్ టు డోర్ సూపర్ సిక్స్ పథకాలు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గౌరీ చరిత్ర రెడ్డి హాజరయ్యారు. టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళుతూ చంద్రబాబు హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని వైసీపీ అధికారంలోకి వచ్చాక అరాచకాలు పెరిగిపోయాయని రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి టిడిపి ఎంపీ అభ్యర్థికి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వైసిపి ప్రభుత్వంలో గ్రామాల్లో కూడా అభివృద్ధి కనుమరిగిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ,మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, మండల నాయకులు నన్ను విశ్వేశ్వర్ రెడ్డి, పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, మీదివేముల గ్రామ నాయకులు గంగాధర రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, బుగ్గ రాముడు, రామాంజనేయులు, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, చారి, న్యాయ విభాగం రాష్ట్ర కార్యదర్శి నాగముని, రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ అధ్యక్షులు శ్రీ రాములు, మరియు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

**రైతులను పరామర్శించిన గౌర వెంకట్ రెడ్డి**

నన్నూరు గ్రామంలో గడ్డివాముల దగ్ధమైన విషయం తెలుసుకొనిసంఘటన స్థలానికి వెళ్లి రైతులను నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గౌరు వెంకట్ రెడ్డి పరామర్శించారు. ఆయనతోపాటు మండల అధ్యక్షుడు గోవిందరెడ్డి మండల్ నాయకుడు పాలకొల్లు సుధాకర్ రెడ్డి నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి గ్రామ నాయకులు విజయుడు శంషుద్దీన్ కాజా మియా రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ అధ్యక్షులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి... అండగా ఉంటా : బుడ్డా

- శ్రీపద్మావతిగోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న బుడ్డా
- బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరిన 100 కుటుంబాలు



మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజి ఎమ్మెల్యే బుడ్డా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఒక్కచాన్స్‌తో ఒరగబెడతానని అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం దళితవర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, మరోసారి పోసపోకుండా టిడిపి ఆద రించి గెలిపిస్తే అండగా ఉంటానని శ్రీశైలం నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీపద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి అమ్మవార్లను బుడ్డా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యంయం గార్డెన్‌లో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరు కాగా ఎమ్మార్పిఎస్ నాయకులు రాబిన్సన్‌రాజు, దరగయ్య, నాగశేషులు, బుజ్జన్నలు బుడ్డాకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుడ్డా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేసిన ఏకైక వ్యక్తి జగన్ అని విమర్శించారు. దళిత బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేశానని, సామాజిక న్యాయం బస్సు యాత్ర నిర్వహించిన జగన్ ఎక్కడ న్యాయం చేశారో ఆయనకే తెలియాలన్నారు. ఎస్సీ నిధులను కాజేసే యువకు ఉపాధి లేకుండా చేశారని అన్నారు. మరోసారి జగన్ మాయమాటలకు మోసపోవద్దని, శ్రీశైలేసుడి ఆశీస్సులు, ప్రజలు అండదండలతో శ్రీశైలం గడ్డపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వం వస్తుందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా టిడిపి పాలన ఉటుందని అన్నారు. ఆదరించండి ప్రతి ఒక్కరికి అండగా ఉండి రాష్ట్ర ప్రజల భవిషత్‌కు గ్యారెంటీ కల్పిస్తామని అన్నారు. అనంతరం కృష్ణాపురం గ్రామం ఎస్సీ కాలనీలో వైసిపిని వీడి టిడిపిలో చేరే కార్యక్రమానికి హాజరైన బుడ్డాకు గ్రామ నాయకులు, గ్రామస్తులు జననీరాజానాల మద్య పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. బుడ్డా పార్టీ కండువాలతో దరగయ్య, శేఖర్, ప్రేమరాజు, రామకృష్ణ, అవులయ్యలతో పాటు 100 కుటుంబాలను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కష్ణాపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణహిత జీవన శైలిని

## ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న రాజశేఖర్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** పర్యావరణహిత జీవనశైలిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ కర్నూలు జిల్లా సమన్వయకర్త రాజశేఖర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా సమన్వయకర్త రాజశేఖర్, ఏపీ ఎన్‌జీసీ కో-ఆర్డినేటర్ మద్దిలేటి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న విపరీతమైన మార్పులు పర్యావరణం దెబ్బతింటుందనానరు. కావునా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యతగా నీటి వనరులు, మొక్కలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ప్రాణేష్‌కుమార్, సీఆర్‌పీ మంగమ్మ, ఉపాధ్యాయులు హన్నాసీమాన్, గౌరీ, లింగస్వామి, రవీంద్రరెడ్డి, అబీదాబేగం, కళావతి, రాజీవ్‌కుమారి పాల్గొన్నారు.

## కేంద్రంలో మరోసారి బీజేపీనే


జెండావిష్కరిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని భారతీయ జనతా పార్టీ కర్నూలు అసెంబ్లీ కన్వీనర్ సూర్యప్రకాష్ అన్నారు. శనివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారపేటలోని బీజేపీ కార్యాలయం వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాలతి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కూరపాటి అనురాధతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సూర్యప్రకాష్ మాట్లాడుతూ అంత్యోదయ లక్ష్యంగా పేద ప్రజల కోసం బీజేపీ పనిచేస్తుందని, నరేంద్రమోడీ నాయకత్వంలో సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అనే నినాదంతో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చక్రి, మల్లికార్జున పాల్గొన్నారు.

## 13న లేజర్ రన్ ఎంపిక పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఈ నెల 13వతేదీన కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో మోడరన్ పెంటతలాన్‌లో లేజర్ రన్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్ బాలబాలికల స్త్రీ, పురుషుల విభాగంలో జిల్లా స్థాయి టోర్నమెంట్ కమ్ సెలెక్షన్‌ను నిర్వహి స్తున్నట్లు జిల్లా సంఘం కార్యదర్శి అవినాష్‌శెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 20వతేదీ నుంచి 21వతేదీ వరకు నెల్లూరు జిల్లా కావ లిలో జరిగే 8వ రాష్ట్రస్థాయి లేజర్ రన్ పోటీల్లో కర్నూలు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు తమ వెంట పిస్టల్ తెచ్చుకోవాలని తెలిపారు.

# అమ్మను గెలిపించండి .. అభివృద్ధికి పట్టం కట్టండి

### ★ బుట్టా ప్రతుల్ గురజాలలో ప్రచారం

**( నందవరం ) మేజర్‌న్యూస్ ప్రతినిధి, ఎమ్మిగనూరు :** వైకాపా అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న అమ్మ బుట్టారేణుకమ్మను గెలిపించండి అభివృద్ధికి పట్టం కట్టండి అంటూ బుట్టా రేణుకమ్మ తనయుడు ప్రతుల్ నందవరం మండలం గురజాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేవ్వరస్వామిని దర్శించుకున్నారు.. అక్కడ నుండి ఇంటింటా ప్రచారం చేపట్టారు.. గురజాల అభివృద్ధికి , ఆలయ పున ఃనిర్మాణానికి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కోటిన్నర నిధులు కేటాయించాని వివరించారు.. ఏ పాలకులు చెయ్యని అభివృద్ధి, సంక్షేమం ఒక జగనన్నతోనే సాధ్యపడిందన్నారు. ఎన్నికల గుర్తు ఫ్యాన్‌కు ఓటు వెయ్యాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పేద ప్రజలకు సంక్షేమం అందించిన ఘణత ఇక్కడ ఎర్రకోట చెన్నకేవవరెడ్డికి దక్కిందని ఆయన సమకారంతో మీ ముందుకు వచ్చిన బుట్టా రేణుకమ్మను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రతి ఇంటా మరోమారు సంఓఏమం, ఊరు అభివృద్ధి చేపట్టడమే కాక నదీతీర ప్రాంతం అయిన మీకు తాగునీటి ఇబ్బందులు తీర్చడం జరుగుతందన్నారు. మీకు అందుబాటులో ఉంటూ సమస్యలు తీర్చడం జరుగుతుందని బరోసానిచ్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శివారెడ్డిగౌడు. ముగతి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, మండల సచివాలయాల కన్వినర్ చాంద్‌బాషా, గురజాల నరసింహారెడ్డి, రాజారెడ్డి, జాన్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

**బాదితులకు పరమార్శ :** నందవరం మండలం నదికైరవాడి (కొత్త) గ్రామంలో శనివారం విద్యుధాఘాతానికి గ్రామానికి చెందిన దమ్మురి కాశీ అనే రైతు గుడిసె దగ్ధం అయ్యింది . సమాచారం తెలుసుకున్న



ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక తనయుడు బుట్టా ప్రతుల్ గ్రామం చేరుకుని బాదితులను పరమార్శించారు.. ఎంత నష్టం వాటిల్లిందని కనుగొన్నారు. అన్నివిదాల ఆదుకుంటాం అని వారికి బరోసానిచ్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వినర్ శివారెడ్డిగౌడు. ముగతి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, మండల సచివాలయాల కన్వినర్ చాంద్‌బాషా కృష్ణమూర్తి , బోయ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



### బెస్తల ఆత్మీయ సమ్మేళనానికి

## సర్వం సిద్ధం


మాట్లాడుతున్న బెస్త వెంకటరమణయ్య

**నంద్యాలరూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా కేంద్రంలో 7వ తేదీ ఆదివారం బెస్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నంద్యాల పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి బెస్త వెంకటరమణయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణ శివారులోని జంబులాపరమేశ్వరీ దేవాలయం కళ్యాణ మండపంలో ఆదివారం 11 గంటలకు బెస్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. రాజ్యాధికారంలో మాకు వాటా అనే అంశం పై బెస్తల ఆత్మయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనానికి రాజకీయ పార్టీలకు అతీతంగా బెస్తలు అందరూ తరలిరావాలని కోరారు.

### ఎన్‌టీఆర్ మార్గంలోనే

# చంద్రబాబు పేదవారికి అండగా...


హాజరైన మైనారిటీ మహిళలు

(మొదటిపేజీ తరువాయి)

విధానంతో పాటుషేక్ అబ్దుల్ సలాం అతని కుటుంబం వైసీపీ వాళ్ళ వేదింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న సంఘన అని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి అనే కార్యక్రమంలో భాగంగా నంద్యాల పర్యటనకు వచ్చిన ఆమె శనివారం పట్టణంలోని ఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో ముస్లిం మైనారిటీ మహిళలతో మాటామంతీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ నేను రాజకీయాలు మాట్లాడడానికి రాలేదని మీలో ఒక స్త్రీగా మాత్రమే మీ దగ్గరకు వచ్చానని మీ సమస్యలు తెలుసుకొనేందుకు వచ్చా అన్నారు. రంజాన్ మాసం మీకు చాలా పవిత్రమైన మాసం అని ఈ మాసంలో మీరు అల్లాను తలుచుకుంటూ ఉపవాసంలో ఉంటారన్నారు. మీరు కోరుకున్న ప్రతి కోరికను అల్లా తప్పకుండా తీరుస్తారన్నారు. చంద్రబాబు మాట ఇచ్చారంటే అది నిలబెట్టుకుంటారని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 45ఏళ్లు నిండిన మహిళలకు పెన్షన్లు ఇస్తామని చెప్పి నేటికి అమలు చేయలేదన్నారు. ముస్లిం మహిళలకు దుల్హన్ పథకాన్ని రద్దు చేశారని, సబ్ ప్లాన్ అమలు చేస్తామని మాట తప్పారన్నారు. 21వ వార్డులో రైల్వే ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు టీడీపీ పాలనలో 80టీఎంసీ నీళ్లను రాయలసీమకు వదిలితే వైసీపీ అధికారంలోకి వచ్చాక నీళ్ళను సరిపడినన్ని ఇవ్వడం లేదని తెలిపారు. 80శాతం వక్ఫ్‌బోర్డు భూములను వైసీపీ నేతలు అక్రమించారన్నారు. టీడీపీ పాలనలో నంద్యాలలో 13వేల టిడ్కో ఇళ్ళను కడితే వాటిని లబ్ధిదారులకు ఇవ్వకుండా వేదిస్తున్నారన్నారు. రూ.140కోట్లతో రంజాన్ తోఫాను ఐదేళ్ళ పాటు చంద్రబాబు అందించారన్నారు. మైనారిటీ యువతులకు దుల్హన్ పథకం కింద రూ.50వేలు అందించారన్నారు. ఏపీ నూర్ బాషా దూదేకుల ముస్లిం కార్పొరేషన్ ఫండ్ ప్రారంభించి రూ.40కోట్లను వెచ్చించారన్నారు. చంద్రబాబు మైనారిటీలకు చేయూతనందిస్తే వైసీపీ ప్రభుత్వం ప్రతి పథకాన్ని రద్దు చేశారుని ఆరోపించారు. తెలుగుదేశం నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి మాట్లాడుతూ నారా భువనేశ్వరి మహిళలకు ఆదర్శప్రాయులు అన్నారు. ఎన్నికలు వస్తున్నాయని కాబట్టి వైసీపీ నేతలు మైనారిటీల గురించి మాట్లాడుతున్నారని , భారతదేశం మైనారిటీలకు ప్రత్యేక చట్టాలు, స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఏ దేశంలోను రద్దు చేయని ట్రిపుల్ తలాఖ్‌ను భారతదేశం రద్దు చేసి ముస్లిం మహిళలకు అండగా నిలబడిందన్నారు. వైసీపీ నేతలు మైనారిటీలకు ఆత్మబంధువులు అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏపీలోని ఉర్దూ యూనివర్శిటీలన్నీ చంద్రబాబు తెచ్చినవే అని చంద్రబాబు పాలనలో శంకుస్థాపనలు చేసిన ఉర్దూ యూనివర్శిటీలను వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయకుండా పక్కన పెట్టిందన్నారు. వైసీపీ పాలనలో ముస్లింలకు ఎంత మందికి విదేశీ విద్యను అందించారో చెప్పాలని కోరారు. ముస్లిం మైనారిటీల తరపున నిలబడేది వారిని అభివృద్ధి బాటలో ముందుకు నడిపేది కేవలం చంద్రబాబు ఒక్కరే అన్నారు. టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ 8,300కి.మీ సుదీర్ఘ ప్రయాణం, 91 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తృతమైన పర్యటన చేస్తూ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్న భువనేశ్వరీ అమ్మ గురించి చెప్పడానికి రోజులు సరిపోవన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో చనిపోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకొనేందుకు భువనమ్మ అనేక చర్యలు తీసుకుంటున్నా రన్నారు. ఎన్‌టిఆర్ ట్రస్టు ద్వారా 27రకాల సేవలు అందిస్తూ పేదవారికి అండగా నిలుస్తున్నారన్నారు. ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి పరిపాలన చేతకాక తన వైఫల్యాలను చంద్రబాబుపై వేయడం సబబు కాదన్నారు. టీడీపీ అధ్యక్షులు రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ యావత్ ఏపీలో ముస్లింలకు మంచి జరగాలంటే కేవలం చంద్రబాబు పాలనలోనే సాధ్యం అన్నారు. జగన్ సీఎం అయ్యాక ముస్లింలు ఆత్మహత్యలు, హత్యలకు గురైతే కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తాజాగా నందికొట్కూరులో ఓ ముస్లిం మహిళను వైసీపీ నాయకులు ఎలా ఇబ్బంది పెట్టారో అందరికి తెలుసు అన్నారు. ముస్లింలకు రంజాన్ తోఫా, పెళ్ళిళ్లకు దుల్హన్ పథకాలు ఇచ్చిన వ్యక్తి చంద్ర బాబు అయితే జగన్మోహన్‌రెడ్డి ఈ పథకాలన్నీ రద్దు చేశారన్నారు. నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ టీడీపీ మేనిఫెస్టోలో సూపర్‌సిక్స్ పథకాలు మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలీఇపారు. నాడు ఎన్‌టిఆర్ మహిళల సంక్షేమం కోసం ఎంతగా కృషి చేశారో నేడు చంద్రబాబు కూడా అదే విధంగా మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ, నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డితో పాటు భారీగా ముస్లిం మైనారిటీ మహిళలు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అనురాధ


మాట్లాడుతున్న శబరి


మాట్లాడుతున్న ఫరూక్


మాటామంతీ కార్యక్రమంలో పాల్గొన్న భూమా అఖిలప్రియ, భూమా బ్రహ్మానందరెడ్డిలు

సూర్య
ఆదివారం | 07 ఏప్రిల్ 2024

# పట్టుడు కర్రలు పట్టివేత



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని సాయి బాబా నగర్‌లో అక్రమంగా నిల్వ చేసిన అటవీ సంపద అయిన పట్టుడు కర్రలు మరియు దోమతెర కర్రలు పట్టు బడినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దినేష్ కుమార్ రెడ్డి,డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హైమావతి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ తెలిపారు.ఈ పట్టుడు కర్రలు మరియు దోమతెర కర్రలను డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి గాజుల పల్లె (అర్ యస్) డిపోకు తరలించినట్లు తెలిపారు.

# టీజీ భరత్‌కు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే హాఫీజ్ సమీప బంధువు ఉమర్అలీఖాన్



టీడీపీలో చేరుతున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ కు వైసీపీ ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ సమీప బంధువు ఉమర్అలీఖాన్ సంపూర్ణ మద్ధతు తెలిపారు. శనివారం నగరంలోని మౌర్య ఇన్‌లో టీజీ భరత్ కార్యాలయంలో ఉమర్ అలీఖాన్ తన బృందంతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉమర్అలీఖాన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీజీ భరత్‌కు ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. టీజీ భరత్ గెలుపు కోసం తాను, తన బృందం కష్టపడతామన్నారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలులో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే 6గ్యారంటీలను ఐదేళ్లలో అమలు చేస్తానని హామీ ఇచ్చారు. పరిశ్రమలు తీసుకవచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానన్నారు. ప్రతి 6నెలలకు ఒకసారి జాబ్‌మేళా నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఇప్పటికే ఎంతోమంది యువతీ, యువకులకు జాబ్‌మేళా ద్వారా ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. తన 6గ్యారంటీలు ఐదేళ్లలో చేయని పక్షంలో 2029 ఎన్నికల్లో పోటీయే చేయనన్నారు. ఇక తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో యువతకు 20లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. మొదటిసారి ఓటు వేసే వారంతా మంచి వ్యక్తినైన తనకు ఓటు వేసి గెలిపించాలని టీజీ భరత్ కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఉవ నాయకుడు రాంబో పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ సొసైటీ చేయూత

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శంకర్ నగర్‌లో ఇటీవల బుడ్డమ్మ అనే మహిళకు చెందిన గుడిసె కాలిపోయింది. ఈ విషయాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మెన్ దస్తగిరి దృష్టికి స్థానిక సొసైటీ సభ్యులు తీసుకెళ్ళారు. ఈ మేరకు ఆయన బాధితురాలికి టార్ఫాలిన పట్టా, చీరలు, వంట పాత్రలు మంజూరు చేయించారు. శనివారం తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ విజయకుమారి చేతుల మీదుగా బాధితురాలికి రెడ్‌క్రాస్ సొసైటీ నాయకులు మునురుద్దీన్‌ఇ నాగశేషులు, బండిఆత్మకూరు, పాములపాడు శ్రీనివాసులు, మణిరాజు నాయక్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ముస్లీంలకు రంజాన్ కిట్లు అందజేత

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :**

రంజాన్ మాసం సందర్భంగా బండిఆత్మకూరు మండల కేంద్రంలోని 30 మంది పేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేశారు. బండిఆత్మకూరు ముస్లీం సంక్షేమ కమిటీ సభ్యులు అమ్‌జద్ బాషా, హోటల్ జావీద్, షఫీవుల్లా తదితరులు కలిసి పేద కుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద ముస్లీం కుటుంబాలు తమతో పాటు సంతోషకరంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని పండగ సామాగ్రితో కూడిన కిట్లను అందజేసినట్లు వారు తెలిపారు. రంజాన్ పండుగ సాంప్రదాయమైన జకాత్‌ను ప్రతి ఒక్క ముస్లీం సోదరుడు కలిసికట్టుగా ఉండి నిరుపేదలకు సహాయం చేసి అల్లా ఆశీస్సులు పొందాలని తెలిపారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



శాలువాలతో సన్మానిస్తున్న ముస్లిం సోదరులు



నవాజ్‌లో పాల్గొన్న కంపమల్ల నాగపుల్లయ్య శర్మ, కంపముల్ల వీరయ్య శర్మ నారాయణస్వామి, శరభయ్య స్వామి

**పాణ్యం ,మేజర్ న్యూస్ :** మండలంలోని అనుపూర్ గ్రామంలో శనివారం మసీదు నందు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రధాన అర్చకులు, కంప మల్ల నాగపుల్లయ్య శర్మ, కంపమల్ల వీరయ్య శర్మ, వారు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతసామరస్యాలకు అతీతంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. రంజాన్ మాసం నందు ముస్లిం సోదరులు నెలపాటు కటోర ఉపవాసాలు ఉండి దైవభక్తి చాటు కోవడం చాలా గొప్ప విషయంఅన్నారు.అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ముస్లిం సోదర, సోదరీమణులు రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు, అనంతరం ముస్లిం సోదరులతో పాటు నమాజ్‌లో పాల్గొన్నారు. అనంతరం మసీదు కమిటీ సభ్యులు, కంప మల్ల నాగ పుల్లయ్య శర్మ, కంప మల్ల వీరయ్య శర్మ, నారాయణ స్వామి, శరభయ్య స్వామి, సురేష్ స్వామి, వారి కుటుంబ సభ్యులకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శరభయ్య స్వామి,నారాయణస్వామి, కిట్ట య్య స్వామి,సురేష్ స్వామి,ముస్లిం సోదరులు, ముస్లిం సోదరులు నూరుల్లా,మాబు ఫిర, ముల్లా భాష, సిరివెళ్ల ఇస్మాయిల్, వలి భాష ,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# ఆటోనగర్ వాసులకు అండగా ఉంటా– బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి



ఆటోనగర్‌లో మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ఆటోనగర్‌లో అనేక సమస్యలు తిష్టవేశాయని వాటి పరిష్కారంతో పాటు మీకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి హామీనిచ్చారు. శనివారం నంద్యాల ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షులు జాకీర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఆటోనగర్ ఏర్పాటుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేశారని గుర్తు చేశారు. ఆటోనగర్‌లో అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం వైసీపీ ప్రభుత్వం పనిచేయలేదని ఈ ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకుని మళ్లీ చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకొని ఆటోనగర్ సమస్యలు పరిష్కరించుకుందామని అన్నారు. నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థిగా నా కూతురు డాక్టర్ బైరెడ్డి శబరి, అసెంబ్లీ అభ్యర్థిగా సీనియర్ నాయకులు ఎన్‌ఎండి ఫరూక్‌లు పోటీ చేస్తున్నారని వారిద్దరిని గెలిపించుకుందామన్నారు. ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షులు జాకీర్, ఉపాధ్యక్షులు రామతీర్థం బాషాలు మాట్లాడుతూ సుమారు 5వేల కుటుంబాల కార్మికులు ఆటోనగర్‌పై ఆధారపడి జీవిస్తున్నారని, ఆటోనగర్‌లో అంతర్గత రోడ్లు, మంచినీటి సౌకర్యం కూడా లేదని వాటి పరిష్కారం కోసం బైరెడ్డి కృషి చేయాలని కోరారు. టీడీపీకి సంపూర్ణ మద్దతు ఇస్తామని నంద్యాల ఎంపీగా బైరెడ్డి శబరిని, ఎమ్మెల్యేగా ఫరూక్‌ను గెలిపించుకుంటామని తెలిపారు.

# తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి – బీసీ ఇందిరమ్మ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీసీ ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ అన్నారు. శనివారంనాడు బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామంలో ప్రజాగళం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్దిరోజుల్లోనే రాక్షస పాలన నుండి ప్రజలకు విముక్తి లభిస్తుందని మరో 35 రోజుల్లో పూర్తి స్వేచ్ఛ వస్తుందన్నారు. రాష్ట్రాన్ని జగన్ 5సంవత్సరాల్లో అన్ని విధాలుగా నాశనం చేశారని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన 28సంక్షేమ పథకాలు , బీసీలకు చెందిన 30సంక్షేమ పథకాలు , మైనార్టీలకు చెందిన 11 సంక్షేమ పథకాలను రద్దు చేశారని మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 30శాతం కూడా అమలు చేయలేకపోయారన్నారు. జగన్ రెడ్డికి ఓటు వేయవద్దని రక్తం పంచుకొని పుట్టిన సొంత చెల్లెలే చెబుతుందన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రం అన్ని విధాలుగా వెనుకబడిందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొత్తు ధర్మంలో అభ్యర్థుల విజయానికి కృషి చేస్తా

**– బీజేపి ఆవిర్భావ వేడుకల్లో అభిరుచి మధు**



బీజేపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న బీజేపి పార్లమెంట్ కో ఆర్డినేటర్ అభిరుచి మధు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల్లో పొత్తు ధర్మంలో టిక్కెట్టు పొందిన అభ్యర్థుల విజయానికి బీజేపి శ్రేణులు కృషి చేస్తారని నంద్యాల బీజేపి పార్లమెంట్ కో ఆర్డినేటర్ అభిరుచి మధు పేర్కొన్నారు. స్థానిక బీజేపి పార్టీ కార్యాలయంలో బీజేపి 44వ ఆవిర్భావం సందర్భంగా ముఖ్య నాయకుల మధ్య జెండా ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పొత్తు ధర్మం పాటిస్తూ టిక్కెట్టు పొందిన అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బీజేపి శ్రేణులు పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తాయని అన్నారు. బీజేపి పార్టీ 1980 ఏప్రిల్ 6న పుట్టిందని నేటికి 44 సంవత్సరాలు అయిందని అన్నారు జాతీయవాద రాజకీయ పపార్టీగా వారసత్వ రాజకీయాలకు అతీతంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నిలబడిన పార్టీ అన్నారు. 2014–2019లో బీజేపి అఖండ మెజారిటీ సాధించిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల మనిషి అన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్, నిమ్మకాయల సుధాకర్, లక్ష్మీరెడ్డి, స్వాతి, బాలు, ఉపేంద్రరెడ్డి, మద్దిలేటి, చల్లా మధు తదితరులు పాల్గొన్నారు.

# భగవంతుని సేవలో భక్తులు.. కన్నడిగుల సేవలో రెడ్ క్రాస్ సభ్యులు

**-కైలాస ద్వారం వద్ద రెడ్ క్రాస్ సొసైటీ ఉచిత వైద్య శిబిరం**



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసులు ఆదేశాల మేరకు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల,కర్నూల్ జిల్లా చైర్మన్ గోవింద రెడ్డి సూచనల మేరకు ఉగాది సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీశైల కైలాస పర్వతం వద్ద 5వ తేదీ నుండి ఉచిత వైద్య సేవల శిబిరం ఏర్పాటు చేసినట్టు నంద్యాల జిల్లా ఎంసి మెంబర్,శ్రీశైలం బ్రాంచ్ చైర్మన్ ఎస్.నాగ శేషయ్య తెలిపారు. ఉగాది బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావడంతో భక్తుల తాకిడి అధికంగా పెరగడం వలన వేల మంది కన్నడ భక్తులు ఎన్నో కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి వస్తున్న భక్తుల కొరకు లక్షల రూపాయలు వెచ్చించి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని చైర్మన్ నాగశేషయ్యతెలిపారు. ఈవైద్య శిబిరంలో ఉగాది బ్రహ్మోత్సవాలను పురస్కరించుకునిభక్తులకు, పేదలకు ఉచితంగా టాబ్లెట్స్, ఆయింట్మెంట్ చిన్న పిల్లలకి సిరప్‌లు, ఓఆర్ఎస్ ద్రావకం ప్యాకెట్ మొదలైన ఉచిత వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల రెడ్ క్రాస్ సభ్యులు గ్రామీణ వైద్యులు సత్తార్,విజయలక్ష్మి, సభ్యులు భాస్కర్,హరినాథ్ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# చిన్నకడుబూరులో తాగునీటి కష్టాలు తీర్చండయ్యా..

**టిడిపి నేతలను కోరిన మహిళలు..**
**మూడు సార్లు వై.బాలనాగిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారు కదా..**
**నీళ్లు కూడా ఇవ్వలేక పోయారా..**
**టిడిపి ఉమ్మడి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికే మీ ఓటు వేసి గెలిపించండి**
**టిడిపి అధికారంలోకి వస్తే ఇంటింటికీ కొళాయి ఏర్పాటు**





**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నకడుబూరు గ్రామానికిఎన్నికల ప్రచారం నిమిత్తం వెళ్లిన టిడిపి నేతలైన రాష్ట్ర టిడిపి తెలుగు రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి. అలాగే మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఉమ్మడి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి సోదరుడు రామకృష్ణరెడ్డి. గ్రామ స్థానిక నాయకులుతో కలిసి టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్ర బాబు నాయుడు మెనఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ పథకాలను వారు ఇంటింటికీ వెళ్ళి ఓటర్లకు వివరిస్తూ టిడిపి ఉమ్మడి అభ్యర్థి అయిన రాఘవేంద్రరెడ్డి సైకిల్ గుర్తుకే మీ ఓటు వేసి గెలిపించాలని కోరారు. అయితే కొందరు మహిళలు మాత్రం మా గ్రామప్రజలకు తాగడానికి మంచినీరు ఇవ్వండి అని టిడిపి నాయకులను కోరారు. దీంతో కొంత మంది టిడిపి నాయకులు మాట్లాడుతూ గతంలో 3సార్లు వై.బాలనాగిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారు కదా మీ ఊరు సమస్య లను ఎ ఒక్కరుకూడా పట్టించుకోవడంలేదా..ఈసారి టిడిపి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి కే మీఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీ గ్రామానికి మంచినీటి కొళాయి. సిమెంటు రోడ్లు. డ్రెయినేజీలు వేయిస్థామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న. గ్రామటిడిపి నాయకులు ఎంజి.నరసన్న కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒలంపియాడ్ కాంపిటీషన్ పరీక్షలలో శ్రీచైతన్య ఎన్ 3 విద్యార్థుల విజయభేరి



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ కాంపిటీషన్ పోటీలలో శ్రీ చైతన్య నంద్యాల 3 బ్రాంచ్ విద్యార్థులు అద్భుత విజయాలను సాధించినట్లు ప్రిన్సిపల్ మౌలాబి తెలిపారు.ఈ కాంపిటీషన్లో పాల్గొని విజయం పొందిన వారికి పాఠశాల తరపున అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మౌలాబి మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయాన్నిసాధించడంతమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత ప్రతిభావంతులుగా తమ యొక్క విద్యను మెరుగుపరచుకొని ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.అనంతరం కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ మరియు డీన్ బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ చౌదరి మరియు పాఠశాల డీన్, శాలుమియా, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఎన్నికలను నిర్వహించే బాధ్యత డీఈఓలు, ఎస్పీలదే



కలెక్టర్‌తో పాటు ఎస్పీ, జాయింట్ కలెక్టర్, అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను శాంతియుతంగా స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలపైనే ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా పేర్కొన్నారు. శనివారం అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పీలు, కమిషనర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎన్నికల అధికారి మీనా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎలాంటి హింసకు, రీపోలింగ్‌కు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. గంజాయి, లిక్కర్, నగదు, ఉచితాల అక్రమ రవాణాపై నిఘా ఉంచాలన్నారు. రాష్ట్రాల సరిహద్దులు, జిల్లాల సరిహద్దుల్లో ఉండే చెక్‌పోస్టుల్లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, వ్యక్తులు రూ.50వేలకు మించి నగదు కలిగి ఉంటే వెంటనే జప్తు చేయాలని, వ్యాపారులు, సాధారణ పౌరుల విషయంలో ఆచితూచి అడుగు వేయాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. నగదు జప్తు కేసులను 24గంటల్లోగా పరిష్కరించాలని ఇందుకు రాష్ట్రమంతా ఒకే విధానాన్ని అనుసరించేలా త్వరలో ఎస్ఓపిని రూపొందించి కమ్యూనికేట్ చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్నందున ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 15వ తేదీ లోపు పెండింగ్‌లో ఉన్న వాటిని పరిష్కరించాలన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో పటిష్టంగా అమలు పరచాలని తెలిపారు.

# ఓటు వేయడం మనందరి బాధ్యత




పెళ్లిలో పాల్గొన్న ఆర్వో, కమిషనర్, తహసీల్దార్ తదితరులు

**ఎమ్మిగనూరు టౌన్ ,మేజర్ న్యూస్ :** దేశ పౌరురులుగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడం మనందరి బాధ్యత అని ఎమ్మిగనూరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి చిరంజీవి పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, తహసీల్దార్ శేషారెడ్డిల ఆధ్వర్యంలో నీ ఓటు నీ భవిష్యత్తు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యం ఉందని, అర్హులందరూ తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఈ మనోహర్ రెడ్డి, మెప్మా సిబ్బంది జయవర్ధన్, సచివాలయ సిబ్బంది, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# గోనెగండ్లలో ఘనంగా బీవీ జన్మదిన వేడుకలు



గోనెగండ్లలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుగుకుంటున్న టీడీపీ కార్యకర్తలు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని టీడీపీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అభిమానులు కేట్ కట్ చేశారు. అభిమానులు బీవీ జన్మదిన సందర్భంగా మిఠాయిలు పంచుతూఒకరికి ఒకరు శుభాకంక్షలు తెలిపుకున్నారు. టీడీపీ జిం దాబాద్ అంటు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్, ఎన్బీకే అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో రోజురోజుకు టిడిపిలో చేరికలు

**బలపడుతున్న టిడిపి**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఆరు మండలాల్లో తెదేపాలు చేరికలపర్వం కొనసాగుతాఉంది. నామినేషన్‌ల పర్వం ముందుకొస్తున్న కొద్ది టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ తెదేపా బలం పెరిగే విధంగా వ్యూహంగా ముందుకెళ్తోంది. నియోజక వర్గంలో అధిక ఓటు బ్యాంకు ఉన్న కాపులపై దృష్టి సారించడంతోపాటు వారిని తెదేపాలో చేరే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తూ ముందుకు సాగుతోంది. ఆమెకు తోడుగా ఆమె భర్త భార్గవరాం ,సోదరుడు భూమ జగత్ విఖ్యాత రెడ్డిలు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీని బలపరిచే విధంగా పార్టీలో పలువురిని చేర్చు కుంటూ ముందుకు వెళ్తున్నారు. గంగుల వర్గానికిముఖ్యంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే సిపి తిమ్మారెడ్డి కుటుంబం తెలుగుదేశం పార్టీలో చేరడం భూమా అఖిలప్రియ కు కలిసి వచ్చే అంశంగా మారింది. మండలంలో వైసీపీకి ముఖ్యంగా ఉన్న కొందరు తెలుగుదేశం పార్టీలో చేరడం భూమా అఖిల ప్రియకు బలం అని చెప్పవచ్చు. ఈసారి ఆళ్లగడ్డ నియోజకవర్గం నుండి తెలుగుదేశం జెండా ఎగురవేయాలి అన్న ధీమాతో కసితో భూమా అఖిలప్రియ ముందుకు దూసుకెళ్తున్నారు.

# అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఉగాది మహోత్సవాల సందర్భంగా శ్రీశైలంలో భక్తులను అలరించేందుకు పలు ధార్మిక,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.నిత్య కళారాధన వేదిక వద్ద శ్రీశైల జగద్గురు సేవా సమితి ట్రస్ట్ వారిచే ఆధ్యాత్మిక ప్రవచనం (కన్నడ), వేణుగాన కచేరి,తబలా కచేరి,ఆలయ పుష్కరిణి వేదిక వద్ద శ్రీ సాయి నృత్య కళాశాల, నందికొట్కూరు వారి సంప్రదాయ నృత్యం,శివదీక్షా శిబిరాల వేదిక వద్ద లక్షితాశ్రీ నృత్యాకళాశాల, నందికొట్కూరు వారి కూచిపూడి నృత్యం భక్తులను ఆకట్టుకుంది. అలాగే పుష్కరణీ వద్ద సంగీత విభావరి కార్యక్రమం అలరించింది.



సూర్య
ఆదివారం 07 ఏప్రిల్ 2024

# చంద్రబాబు వస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు

**సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

**18వ వార్డు ఎన్నికల ప్రచారంలో టీడీపీ అభ్యర్థి బీవీ జయ నాగేశ్వరరెడ్డి**

**ఎమ్మిగనూరు టౌన్ మేజర్ న్యూస్ :** జరిగే ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తేనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని, చంద్రబాబు తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక 18వ వార్డులో అవార్డుమాజీ కౌన్సిలర్ బోయ లక్ష్మి, ఇంచార్జి బోయ ఆంజనేయులు ఆధ్వర్యంలో బీవీ ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలు గురించి వివరించారు.ఈసందర్భంగా జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. జగన్ జనాన్ని భయపెట్టే పాలన చేస్తుంటే చంద్రబాబు ప్రజలకు ప్రశాంతంగా ఉండే పాలను అందిస్తారని ప్రజలు అనుకుంటున్నారని,జరిగే ఎన్నికల్లో చంద్రబాబు సీఎం అవడం ఖాయం అన్నారు. వైసీపీ హయాంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక వలసలు పోయే పరిస్థితి ఉన్నాయన్నారు. ఎమ్మిగనూరులో తన గెలుపుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని ఆయన కోరారు. నా తండ్రి బీవీ మోహన్ రెడ్డి ఆ తర్వాత తాను చేసిన అభివృద్దే కనిపిస్తుంది తప్ప వైసిపి హయాంలో జరిగిన అభివృద్ధి ఒకటి కూడా కనిపించడం లేదని ప్రజలకు చెప్పారు. టీడీపీ అధికారంలోకి రాగానే పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని తెలిపారు. టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి వర్గానికి మేలు జరుగుతుందన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న బీవీ

# గంగులను గెలిపించండి..గంగుల అవంతికారెడ్డి


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గంగుల అవంతికారెడ్డి


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గంగుల అవంతికారెడ్డి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డిని గెలిపించాలని ఆయన సోదరి గంగుల అవంతికారెడ్డి కోరారు.శనివారం మండలంలోని శెట్టివీడు,కదిరిపురం,కేపీ తాండాలలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తన సోదరున్ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు,జడ్పీటీసీ లక్ష్మిదేవి,సర్పంచ్ శ్రీలక్ష్మిబాయి,,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,ఎంపీటీసి పత్తినారాయణ,రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రమణ,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,శేషరమేష్, చాంద్ బాషా,రమణారెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, మనోహర్‌రెడ్డి,చిన్నారెడ్డి, మహబూబ్ భాష,చిన్న ఓబులేసు,అశోక్,యోహాన్, రాజేష్,జార్జ్,శంకర్ నాయక్,శివ తదితరులు పాల్గొన్నారు.

# భూమా అఖిలప్రియ సమక్షంలో తెదేపాలో చేరిక


భూమా అఖిలప్రియ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి భూమా అఖిలప్రియసమక్షంలో శనివారం పలువురు టిడిపిలో చేరారు. రుద్రవరం మండలం పేరూరు గ్రామానికి చెందిన పలువురు తెలుగు దేశం పార్టీలో చేరడం జరిగింది. వారిని పచ్చ కండువా కప్పి టిడిపిలోకి భూమా అఖిలప్రియ సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా పార్టీ విధి విధానాలు మా నాయకత్వం వచ్చి చాలామంది తెలుగుదేశం పార్టీలో స్వచ్ఛందంగా చేర డం జరుగుతుందన్నారు.కొనేటి రాజు, దూదేకుల ఉసేని,దస్తగిరి, సుబ్బరాయుడు, సన్నల రామిరెడ్డి, సన్నల సుధాకర్ రెడ్డి,సన్నల లక్ష్మీరెడ్డి, బాల ఉషిని, తిమ్మయ్య, ప్రహల్లాదుడు, వెంకటసుబ్బయ్య,, వెంకటేశ్వర్లు, ఆరోగ్యం,సన్నల రామిరెడ్డితో పాటు పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీసీ జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లె ,మేజర్‌న్యూస్ :**

బనగానపల్లె నియోజకవర్గం బనగానపల్లె పట్టణంలోని పెద్ద పీర్ల చావిడి దగ్గర ఉన్న ఏక్ కామన్ మసీద్లో ఏక్ కామన్ మస్జీద్ సభ్యులు, జాఫర్, మరియు ముస్లిం మైనార్టీలు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ విందుకు నాయకుల ఆహ్వానం మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బి.సి. జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొని, మతపెద్దలను సత్కరించా రు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పశ్చిమ ప్రాంత అభివృద్ధే మా లక్ష్యం



**ప్రశ్న:** కర్నూలు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా మీకు అవకాశం కల్పించడంపై మీ స్పందన?

**సమాధానం:** నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న తాను ప్రజాక్షేత్రంలోకి రావడానికి అవకాశం రాలేదు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రజా క్షేత్రంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా తమను గుర్తించి అవకాశం కల్పించింది. ఇది ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. పార్టీ విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తా.

**ప్రశ్న:** మీరు గెలుస్తే కర్నూలు పార్లమెంటును ఏ విధంగా అభివృద్ధి చేస్తారు?

**సమాధానం:** కర్నూలు పార్లమెంటు ప్రజలకు తనకు అవకాశం ఇస్తే కర్నూలు పార్లమెంటును అన్ని విధాల కృషి చేస్తా. కర్నూలు పార్లమెంటును అభివృద్ధి చేసేందుకు ఎన్నో అవకాశాలున్నాయి.

**ప్రశ్న:** కర్నూలు పార్లమెంటు పరిధిలో మీరు గుర్తించిన సమస్యలు ఏమిటి. వాటి పరిష్కరించడానికి మీరు తీసుకునే చర్యలు ఏమిటి?

**సమాధానం:** కర్నూలు పార్లమెంటు పరిధిలోని పశ్చిమ ప్రాంతం ప్రధానంగా అభివృద్ధి దూరంగా ఉంది. ఇక్కడ వలసలు నిత్యకృత్యంగా మారాయి. ఉపాధి లేక వేలాది కుటుంబాలు వలసబాట పడుతున్నాయి. పశ్చిమ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, వలసల నివారణకు కృషి చేస్తాం. ఇక్కడ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందేలా పరిశ్రమల ఏర్పాటుకు విశేషంగా కృషి చేస్తా.

**ప్రశ్న:** పశ్చిమ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల ఆలస్యంపై మీ స్పందన?

**సమాధానం:** నంద్యాల పార్లమెంటుతో పోలిస్తే కర్నూలు పార్లమెంటులో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో పూర్తి వెనుకబడి ఉంది. గుండ్రేవుల, వేదవతి వంటి ప్రాజెక్టులను గత, ప్రస్తుత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపడంతో నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. తనకు అవకాశం కల్పిస్తే ప్రాజెక్టుల నిర్మాణానికి పోరాడి పూర్తి చేస్తాం. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందుతున్నాయి. ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల పరిధిలోని టమోటా రైతులను ఆదుకునేందుకు జ్యూస్ ఫ్యాక్టరీ నిర్మాణానికి కృషి చేస్తా.

**ప్రశ్న:** ఎన్డీయే కూటమి, వైసీపీ వంటి ప్రధాన పార్టీలను కాదని ప్రజలు మీకు అవకాశం ఇస్తారని భావిస్తున్నారా?

**సమాధానం:** విభజన హామీల పరిష్కారంలో వైసీపీ, టీడీపీలు పూర్తిగా విఫలం చెందాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏపీకి ప్రత్యేక హోదా తప్పక వస్తుంది. ఇలాంటి అంశాలతో ప్రజల్లోకి వెళ్తున్నాం. మాకు ప్రధాన ప్రత్యర్థి ఎన్డీయే కూటమి కాదు.. వైసీపీనే. ప్రజాక్షేత్రంలోకి వైసీపీ వైఫల్యాలను తీసుకెళ్లి మా పార్టీని గెలిపించుకునేందుకు కృషి చేస్తాం.

**ప్రశ్న:** కర్నూలు నగరానికే పరిమితైన మీ రాజకీయ ప్రస్థానం కర్నూలు పార్లమెంటు పరిధిలో ఎలా ఉండబోతోంది?

**సమాధానం:** గత 40ఏళ్లుగా కర్నూలు నగరంలో తమ కుటుంబం నుంచి ముగ్గురు కార్పొరేటర్లుగా ప్రజా సేవ చేశాం. జిల్లాలో ప్రధానంగా గొల్ల, కురువ సామాజిక వర్గాలు ఎక్కువగా ఉన్నాయి. ఆ సామాజిక వర్గాల్లో మాకు బంధువర్గం ఉంది. ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో మంచి పట్టు ఉంది. కాంగ్రెస్ పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంకు అయిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్తాం. కర్నూలు పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం.

**ప్రశ్న:** ప్రచారం ఎప్పటి నుంచి ప్రారంభిస్తారు?

**సమాధానం:** ఉగాది పండుగ అనం తరం పార్లమెంటు పరిధిలోని ఆలూరు ప్రాంతంలోని గ్రామాల నుంచి మం డల, నియోజకవర్గాల వారీగా ప్రచారాన్ని మొదలు పెట్టి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి గెలుపుకు తన వంతు కృషి చేస్తా. తమ పార్టీ కార్యకర్తలతో, సామాజిక వర్గంతో కలిసి తన గెలుపు కోసం అందరూ కృషి చేస్తే తన గెలుపు తథ్యం

# వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక



తెదేపాలో చేరిన 40 కుటుంబాలు

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం బాచిపల్లె గ్రామంలో శనివారం భూమా జగత్ విక్యాత్ రెడ్డి సమక్షంలో మండలంలోనిబాచేపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీని వీడిటిడిపిలో చేరారు. బాచేపల్లికు చెందిన రాటాల కృష్ణమూర్తి, రాటాల ప్రదీప్, రాటాల హరినాథ్, లక్ష్మి నారాయణ, ఆవుల జగదీశ్, బిల్లా నరసింహ రావు, బిల్లా భాస్కర్, పసల రామయ్య మరియు వీరి అనుచర వర్గంతో పాటు 40 కుటుంబాలు భూమా విఖ్యత్ రెడ్డి సమక్షంలో వైస్సార్సీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. జగత్ విఖ్యాత రెడ్డి తో పాటు తాలూకా టిడిపి నాయకులు భూమా భార్గవ్రామ్ తెదేపాలో చేరిన వారికి కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు.

# మన ఆరోగ్యం మన హక్కు

**– కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వై.దివ్యలత**

**– నేడు అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం**



డాక్టర్ వై.దివ్యలత

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** మన ఆరోగ్యం మన హక్కు అని కర్నూలు కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వై.దివ్యలత అన్నారు. ఏప్రిల్ 7న అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆమె విలేఖరులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సంతృప్తికరమైన జీవితాన్ని గడపాలన్నారు. ఈ వేసవి కాంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వీలైనంత వరకు ఎండలో తిరగడం తగ్గించాలన్నారు. చిన్నారులు వడదెబ్బకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లింగ సమానత్వం పాటించడం, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, పౌష్టికాహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన పనులు చేయడం, వ్యాయామం చేయడం వంటివి చేసేత మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

## నారా భువనేశ్వరిని కలిసిన టిడిపి నాయకులు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నిజం గెలవాలి పర్యటన సందర్భంగా నంద్యాలకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారాభువనేశ్వరిని నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి. ఫరూక్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కంచర్ల సురేష్ రెడ్డి,38వ వార్డు టీడీపీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా కంచర్ల సురేష్ రెడ్డి, తాటికొండ బుగ్గరాముడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ టీడీపీ కి ఓటు వేయాలని కోరారు.రి

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన 100కుటుంబాలు

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె నియోజకవర్గంలోని సంజామల మండలం గిద్దలూరు గ్రామానికి చెందిన దాదాపు 100కుటుంబాలు వైసీపీని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. గిద్దలూరు గ్రామ టీడీపీ నాయకులు బత్తుల ప్రతాప్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. వీరిలో కాటసాని పరమేశ్వర రెడ్డి, కాటసాని రామకృష్ణా రెడ్డి, తెలుగు శ్రీనివాసులు, గుళ్లదుర్తి సుబ్బయ్య, బెల్లం శిఖామణి, ముల్లా మహబూబ్, మౌలాలి,ఈడిగవిశ్వనాథ్, మాదిగ సుబ్బరాయుడు, రవీంద్ర, తెలుగు ఓబులేసు, లాజర్, శివశంకర్ రెడ్డి, అల్లాబకష్, రామచంద్రా రెడ్డితోపాటు దాదాపుగా 100కుటుంబాలు టీడీపీలో చేరాయి. మాజీ ఎమ్మెల్యే బీసీ వారికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సముచితస్థానం కల్పిస్తామని రాబోయే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని సూచించారు.



# కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డిని గెలిపించండి

**బేతంచెర్ల ,మేజర్ న్యూస్ :** బేతంచెర్ల నగర పంచాయతీ 18,10 వార్డు నందు పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, మండల కన్వీనర్ ఉన్నం ఎల్లా నాగయ్య అధ్యక్షతన బాబు షూరిటీ–భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి కుమార్తె కోట్లచిత్రారెడ్డి తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటి కరపత్రాలు పంపిణీ చేశారు.కోట్ల కుటుంబం 70 సంవత్సరాల రాజకీయంలో అక్రమార్గంలో సంపాదించకుండా, అవినీతి మచ్చలేని కుటుంబం కోట్ల కుటుంబం ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకుని రాజకీయాలు చేస్తూ ఎంతోమంది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన కుటుంబం కోట్లకుటుంబమని అన్నారు.కావున కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డినిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కౌన్సిలర్ రామాంజనేయులు,ఉప్పరి బాలుడు, సుంకన్న, వంశీ కృష్ణ, కాకర్ల తిరుమలేష్ చౌదరి,మురళి,బుగ్గన ప్రభాకర్ రెడ్డి, బుగ్గన మాధవి రెడ్డి,బీమారెడ్డి,



రామ నాథం, గూటం శివ తదితరులు పాల్గొన్నారు.

**మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ సమక్షంలో 30 కుటుంబాలు చేరిక :** పట్టణంలోని సంజీవనగర్ కాలానికి చెందిన 30 కుటుంబాలు వైసీపీ పార్టీ నుండి టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వైసీపీ నుండి టిడిపిలోకి స్వామి నాయుడు, మధు నాయుడు,ఎల్లయ్య, తదితరులతో మరి కొంతమంది టిడిపి పార్టీలో చేరారు.

# ఎండలు బాబోయ్..ఎండలు



మధ్యాహ్నం 12 గంటల సమయంలో గోనెగండ్లలో నిర్మాణుష్యంగా మారిన ప్రధాన వీధులు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** ఈ వేసవిలో ఇప్పటికే ఎండలు మండిపోతున్నాయి. మధ్యహ్నాం 11.30 దాటితే జనం ఆరుబయటకు రావడం మానేశారు. ఎండ తీవ్రత 42 డిగ్రీలు దాటి పోత ఉంది. దీంతో ప్రధాన వీధులు నిర్మాణుషంగా మారిపోయాయి. మధ్యాహ్నం 12 గంటలకు వీధులలో జనంతో పాటు పశుపక్షాదులు కూడా తిరగడం లేదు. కూల్డ్రింక్స్, చెరుకురసం వ్యాపారులు జనం కోసం వేచి చూడాల్సివస్తుంది. పదవ తరగతి, ఇంటర్ మీడియట్ పరీక్షలు కూడా ముగియడంతో విద్యార్థులు సైతం రోడ్డుపై కనిపించడం లేదని కూల్ డ్రింక్ వ్యాపారులు తెలుపుతున్నారు. ఏప్రిల్ నెలలోనే ఈ విధంగా ఎండలు మండిపోతుంటే ఇక మే నెలలో ఎండ తీవ్రత ఎంత ఉంటుందో అని జనం ఆందోళన చెందుతున్నారు.

## ముస్లిం మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన వైసీపీ నాయకుడ్ని తరిమికొట్టండి – బైరెడ్డి శబరి

**– ఇదేనా మైనారిటీలకు రక్షణ కల్పించేది**

**– ముస్లీం మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు లేవా..?**




విలేకరులతో మాట్లాడుతున్న నంద్యాల పార్లమెంటు అభ్యర్థి బైరెడ్డి శబరి

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** నందికోట్కూరులో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ముఖ్య అనుచరుడు శుక్రవారం రాత్రి ఒక ముస్లీం మహిళ మసీదుకు పోయి ఇంటికి వస్తుండగా ఆమెపై అసభ్యంగా ప్రవర్తించాడు. శాప్ ఛైర్మెన్ సిద్ధార్థరెడ్డి ముఖ్య అనుచరుడు కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే మహిళలంతా ఏకమై అతను కనిపిస్తే అడ్రస్ లేకుండా పోతాడని నంద్యాల తెదేపా పార్టి పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి పాత్రికేయుల సమక్షంలో హెచ్చరించారు. శనివారం నాగలూటి గ్రామంలో చంద్రబాబు అరెస్టుతో మృతిచెందిన చిన్న మాసుం సాహెబ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ముస్లీంలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో నమాజు చేసుకొని ఇంటికి తిరిగి వస్తుండగా కోఆప్షన్ సభ్యుడు తాగిన మత్తులో లేక గంజాయి మత్తులో ఉన్నాడో ఏమోగాని ముస్లిం మహిళను చూసి బురఖాను చించి అడగడానికి వెళ్ళిన కొడుకును చెప్పులతో కొడుతూ ఈ యొక్క వైసీపీల రౌడీల రాజ్యాన్ని ప్రోత్సహించడం ఎంత వరకు సబబు నాయకునికే తెలియాలని మహిళను టచ్ చేయడమే తప్పు అయితే ఆ మహిళను నిలబెట్టి బురఖాను చించడం ఎంత ధైర్యం అని ఆగ్రహం వ్యక్తం చేసింది. మహిళలు అంటే అంత చులకనా ఈ జగనన్న పాలనలో చెల్లెలు చెల్లెలు అంటూ నెత్తి మీద నెమురుతో ముద్దులు పెడతాడు ఆ ముఖ్యమంత్రి ఇక్కడ వైసీపీ నాయకులు దాడులు చేయడం మహిళలపై అసభ్యంగా ప్రవర్తించడం వైసీపీ నైజంగా భావిస్తున్నారు. ఇదేనా ముస్లీంలకు మైనారిటీల చట్టమని బైరెడ్డి శబరి మండిపడింది. మహిళల రక్షణ ఇచ్చేది వారి అభివృద్ధి కోసం పోరాడేది తెలుగుదేశం పార్టి మాత్రమేనని అన్నారు. వైసీపీ ప్రచారంలో పాల్గొన మహిళ అయిదు నిమిషాలు కుర్చీలో కూర్చోవడంతో ఆమెపై చెప్పులతో దాడి చేశారని పింఛన్ రావడం లేదని మహిళపై దాడి చేసిన ఘనత వైసీపీ నాయకులదేనని నీళ్ళు మా కాలనీకి రావడం లేదని అడిగిన వైసీపీ మహిళపైనే రౌడీ కార్యకర్తలు కారంతో కొట్టి అసభ్యంగా ప్రవర్తించడం వీరి నైజంగా భావిస్తున్నారు. అటువంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోకుండా చూస్తూ ఉండడం ఎంతవరకు సబబు అని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, రామతులశమ్మ, భగీరథరెడ్డి, కురువ గోకారి, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి గెలుపే లక్ష్యంగా సమిష్టిగా కృషి చేద్దాం

## కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్‌:**

మే 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేద్దామని డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మల్యాల గ్రామంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన బీసి గర్జన, సూపర్ సిక్స్ కార్యక్రమాలకు కోట్ల హజరైయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత నాయకులు కోట్ల రాఘవేంద్రరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, లక్కసాగరం లక్ష్మిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ టిఈ.కేశన్నగౌడ్, వలసల రామకృష్ణ, హచ్.నాగన్న, మాజీ ఎంపిపి శేషఫణిగౌడ్, యాపదిన్నె తిమ్మారెడ్డి, వెంకటనారాయణగౌడ్, అలేబాద్ మల్లి, రాంబాబురెడ్డి, గోపాల్‌రెడ్డి, ఓబులాపురం శేషిరెడ్డి, బీజేపి నాయకులు వడ్డె మహరాజ్, ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, రంజిత్, బాయిపల్లె సుధాకర్, అలేబాద్ పరమేష్, అలేబాద్ కె.ప్రకాశ్, కోట్రాయి వెంకటరెడ్డి, లాయర్ భాస్కర్‌నాయులు, ఎరుకులచెరువు శివయ్య, మల్కాపురం బాలుడు, కొచ్చెర్వు అశోక్, మల్లెపల్లి సుధాకర్‌యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



కోట్లకు స్వాగతం పలుకుతున్న గ్రామ యువకులు

## జాతీయ పోటీలకు ఎంపికైన నారాయణ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**
ఇటీవల ఏపీ స్టేట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే, కుమీట్ పోటీల్లో నారాయణ పాఠశాల విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ కనబరచి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ మహమ్మద్‌అల్తాఫ్ తెలిపారు. స్కూల్ ఏజీఎం రమేష్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పాఠశాలలో శనివారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 17వ జిల్లా స్థాయి కరాటే పోటీల్లో సుహాన్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం, కుమిట్(కుస్తీ) కరాటే ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం సాధించారన్నారు. పోటీల్లో రాణించిన క్రీడాకారులకు ఈనెల 29వతేదీన ముంబైలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రీసైక్లింగ్ పర్యావరణకు ఎంతో ఉపయోగపడుతుంది



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**
ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్ పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని లయన్స్ జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. జాతీయ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్, నైస్ యూత్ పవర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్-పర్యావరణ పరిరక్షణ అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. యువతీ, యువకులచే మన పాత ఎలక్ట్రానిక్ పరికరాలను సేకరించి రీసైక్లింగ్‌కు అందజేసి భూమిని కాపాడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాయపాటి నాగలక్ష్మి, లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ నిరుద్యోగ యువతకు చేయూత

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**
రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చేందుకు టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ప్రతినెల రూ.3వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వనున్నట్లు నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. 16వ వార్డు వాసవీ కాలనీలో వీరేంద్ర సింహారెడ్డి ఆధ్వర్యంలో ఫిరోజ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ టీడీపీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను ఉన్న సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ మస్య అధికమైందని పారిశ్రామిక రంగం వెనుకబడడంతో ఈ సమస్య తీవ్రంగా ఉందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పారిశ్రామిక రంగం ఊపందుకుందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు సమానంగా పాలన సాగేదని గుర్తు చేశారు. నంద్యాల ఎమ్మెల్యేగా ఫరూక్‌ను, ఎంపీగా బైరెడ్డి శబరిని గెలిపించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో విశ్వనాథరెడ్డి కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, త్యం, ముజాహిద్, ఖాసిం, భవనాశి సుబ్రమణ్యం, సుధాకర్, రవికుమార్, తిరువీధి ప్రసాద్, లక్ష్మి, భరత్, పువ్వాడ శీను, తిరువీధి మణికంఠ, తిరువీధి నాగరాజులు పాల్గొన్నారు.



టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

## వైద్యులకు స్పెషల్ ట్రైనింగ్

**– జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి**

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని గైనిక్ విభాగంలో అరుదైన శస్త్రచికిత్సలు చేయడానికి వైద్యులకు స్పెషల్ ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి తెలిపారు. శనివారం వైద్యశాలలోని గైనిక్ విభాగంలో వైద్యులతో ఆరోగ్యశ్రీ, పలు విషయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గైనిక్ విభాగంలో ఆరోగ్యశ్రీ మంత్లీ టార్గెట్‌లను పెంచుతున్నట్లు తెలిపారు. ఇకపై హైరిస్క్‌కేసులను ఆరోగ్యశ్రీలో చేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అవుట్‌సైడ్ ఇన్వెస్టిగేషన్స్‌కు పంపకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలా పంపితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలోని అటెండెన్స్ రిజిస్టర్‌లో వైద్యుల సిగ్నేచర్‌ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి

ఈ సమావేశంలో డాక్టర్లు హేమనళిని, గైనిక్ విభాగపు హెచ్ఓడీలు శ్రీలక్ష్మి, వైద్యులు సావిత్రి పాల్గొన్నారు.

## ఇండియా కూటమిని బలపరుద్దాం : మోడిని ఇంటికి సాగనంపుదాం

**– సిపిఐ కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు**



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :**
దేశ వ్యాప్తంగా త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా ... సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పొత్తులో భాగంగా సిపిఐ పార్టీకి ఒక ఎంపీ, ఎనిమిది అసెంబ్లీ స్థానాలు కేటాయించడం జరిగిందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పత్తికొండ నుంచి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా రామచంద్రయ్య పోటీ చేస్తున్నారని అన్నారు. రామచంద్రయ్యను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దిన్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాధాకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్రరెడ్డిని జనం తమ సొంత బిడ్డగా గుర్తిస్తున్నారు

**– వైసీపీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత..**
**మంత్రాలయంలో ఈసారి టీడీపీదే గెలుపు**
**– టిడిపి యువ నాయకులు రామక్రిష్ణారెడ్డి**

**పెద్దకడబూరు, మేజర్ న్యూస్:**
'మేమేంటో మంత్రాలయం నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసు. మా కుటుంబాన్ని అదేవిధంగా బీసీ బిడ్డ మా సోదరుడు రాఘవేంద్రరెడ్డిని నియోజకవర్గ ప్రజలందరూ తమ సొంత బిడ్డగా గుర్తిస్తున్నారు' అని టిడిపి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి సోదరుడు, టిడిపి యువ నాయకులు రామక్రిష్ణారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నకడుబూరు గ్రామంలో శనివారం టిడిపి తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, స్థానిక టిడిపి నాయకులు నాగయ్య గారి నరసన్నలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమం ముగించుకున్న అనంతరం 'మేజర్ న్యూస్'తో రామక్రిష్ణారెడ్డి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలతో పాటు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తూ.చ తప్పకుండా చేపడుతామని వెల్లడించారు. వైసిపి పార్టీపై ఇక్కడి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ఈసారి మంత్రాలయం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీదే విజయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ పాలన పట్ల ప్రజలు పూర్తిగా విసుగు చెందారని రానున్న ఎన్నికల్లో అసమర్థ ప్రభుత్వాన్ని సాగనంపి టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ప్రభుత్వాన్ని తెచ్చుకునేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని రామక్రిష్ణారెడ్డి జోస్యం చెప్పారు.



కార్యకర్తలతో టిడిపి యువ నాయకులు రామక్రిష్ణారెడ్డి.

## వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక



హరిబాబు చౌదరికి పార్టీ కండువాకప్పి ఆహ్వానిస్తున్న దృశ్యం

**దొర్నిపాడుమేజర్,న్యూస్:**
మండల పరిధిలోని ఉమాపతి నగర్ గ్రామానికి చెందిన రాష్ట్రంలో ప్రముఖ పేరు గాంచిన పక్షవాత వైద్యుడు డాక్టర్ గుర్రం హరిబాబు చౌదరి శనివారం ఆళ్లగడ్డ టీడీపీ యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుండి టీడీపీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి డాక్టర్ గుర్రం హరిబాబు చౌదరికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలనను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అందుకు నిదర్శనం ఇదేనని ఆయన అన్నారు. అనంతరం గుర్రం హరిబాబు చౌదరి మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ గెలుపునకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. అనంతరం ఆయనతో వైద్య సేవలు అందుకున్న వారు కూడా టీడీపీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, డాక్టర్ గుర్రం హరిబాబు చౌదరి, విశ్వనాథ రెడ్డి, సిద్ధి సత్యనారాయణ, మద్దముడి మల్లేశ్వర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# 9న ఉగాది పంచాంగ శ్రవణం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్:**
శ్రీ క్రోధి నామ సంవత్సరం చైత్రశుద్ధ పాఢ్యమి సందర్భంగా ఈ నెల 9న మంగళవారం సాయంత్రం 5గంటలకు ఉగాది పంచాంగ శ్రవణం ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, కార్పొరేటర్ శ్రీరామ సేవామండలి నగరూరు శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు శనివారం కరపత్రాలను హిందూ ధర్మ ప్రచార మండలి, ధార్మిక సేవా సంస్థ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వతేదీ నుంచి 16వతేదీ వరకు ప్రతి రోజూ సాయంత్రం 6గంటల నుంచి పండితులచే శ్రీమద్రామాయణం ప్రవచన సప్తాహకార్యక్రమం, 17వతేదీ శ్రీరామ కళ్యాణ మహోత్సవం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

వైసీపీ నాయకులు గద్దం రామక్రిష్ణ, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు రామక్రిష్ణ సేవక్‌దాస్‌జీ, ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ శ్రీమహాలక్ష్మి, బి.శ్రీరాములు, ఆరవీటి రమేష్‌శ్రేష్ఠి, కృష్ణకాంత్, ఆలయ సిబ్బంది పెద్ది శ్రీనివాసులు, శర్మజట్టియాదవ్, సంపతి రామక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

# నిరుపేద దివ్యాంగులకు రంజాన్ తోఫా, చీరలు పంపిణీ



రంజాన్ తోఫా అందజేస్తున్న ఎస్సై ద్వారకా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నిరుపేద దివ్యాంగులకు నంద్యాల జగజ్జననీనగర్‌లో ఉన్న డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం రంజాన్ తోఫా, చీరలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన వన్ టౌన్ ఎస్సై ద్వారకా చేతుల మీదుగా 50 మంది దివ్యాంగులకు తోఫా, చీరలు పంపిణీ చేశారు. వివేకానంద ఆశయ ఫౌండేషన్ అధ్యక్షురాలు వహిద సహకారంతో 30 మంది పేద మహిళలకు చీరలు, ప్యాంట్, షర్ట్ పీసులు పంపిణీ చేశారు. ఎస్సై ద్వారకా మాట్లాడుతూ నిరుపేద దివ్యాంగులకు తోఫా, దుస్తులు పంపిణీ చేయడం శుభ పరిణామమని అన్నారు. దివ్యాంగులు ఏమైనా సమస్యలు ఉంటే పోలీసు శాఖ దృష్టికి తీసుకువస్తే తమ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. వహిద మాట్లాడుతూ భవిష్యత్తులోనూ దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మస్తాన్‌వలీ, ఉపాధ్యక్షులు కిరణ్‌కుమార్, సహాయ కార్యదర్శి ఎల్లయ్య, రసూల్, ఆరిఫ్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధిగా షేక్ మాబుబాషా నియామకం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :**
నంద్యాల జిల్లా తెలుగు యువత నూతన కమిటిలో భాగంగా నంద్యాల పట్టణం దేవనగర్‌కు చెందిన షేక్ మాబుబాషా (బుల్లి)ను నంద్యాల జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధిగా శనివారం ఎన్నుకోవడం జరిగింది. మాజీ మంత్రి, నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడు, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు మాబుబాషాకు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి షేక్ మాబుబాషా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆశయాల కోసం, టీడీపీ విజయం కోసం కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి




నియామక పత్రం అందుకుంటున్న మాబుబాషా

చేసిన ఎన్ఎండి ఫరూక్, మల్లెల రాజశేఖర్ గౌడు, ఎన్ఎండి ఫిరోజ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో

# ప్రత్యేక పూజలు నిర్వహించిన కాటసాని రామిరెడ్డి

**అవుకుమేజర్,న్యూస్: అవుకు**
పట్టణంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని ఓబుల్ రెడ్డి ప్రత్యేక పూజలు



కరపత్రాలను అందజేస్తున్న కాటసాని రామిరెడ్డి

నిర్వహించిన అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిపొందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ మళ్లీ వై.ఎస్.ఆర్ పార్టీకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. అవుకు పట్టణంలో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించనున్నారు. అవుకు రిజర్వాయర్‌కు గాలేరు నగరి టన్నెల్ ద్వార కృష్ణా జలాలను తీసుకువచ్చి జాతికి అంకితం చేసిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డిదేనన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే అవుకు మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైకాపా కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, అవుకు పట్టణ మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రా రెడ్డి, వై.ఎస్.ఆర్ పార్టీ నాయకులు, చల్లా విక్రాంత్ రెడ్డి, మామిళ్ల సుబ్బన్న, చౌదయ్య, కాసుల నారాయణ వాయునందన గౌడ్, సూర్య, వై.ఎస్.ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా నందీశ్వరుని ప్రదోషకాల పూజలు



మహానంది క్షేత్రంలో నందీశ్వరునికి అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :**
మహానంది పుణ్యక్షేత్రంలో పరమేశ్వరుని వాహనమైన నందీశ్వరునికి ప్రదోషకాల పూజలనున అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం సాయంకాలం వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారాంభట్, హనుమంత శర్మ వేదమంత్రాలతో ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డిచే నందీశ్వర అభిషేకం, విశేష ద్రవ్య పూజలను నిర్వహించారు. ఈ పూజలో పాల్గొనేందుకు భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్ కొమ్మ మహేశ్వర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి అర్జున శర్మ, ఏఈఓ మధు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతిరామ్ కళాశాలలో ముగిసిన వర్క్ షాప్




విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**
శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్)లో ఎంబిఏ, కంప్యూటర్ సైన్స్ (డిజైన్) విభాగాలలో వర్క్ షాప్ నిర్వహించారు. ఎంబిఏ విభాగం డిజిటల్ మార్కెటింగ్, సిఎస్‌జి విభాగం ఫ్రంట్ అండ్ డెవలప్మెంట్‌పై వర్క్‌షాప్‌ను ఏప్రిల్ 1వ తేదీ నుంచి 6వ తేదీ వరకు నిర్వహించారు. ఎన్.నారాయణ స్వామి డిజిటల్ మార్కెటింగ్‌కు, డి.ఓబులయ్య ఫ్రంట్ అండ్ డెవలప్మెంట్‌కు రీసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు.ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ డా.ఎంవి సుబ్రమణ్యం మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన బ్రెయిన్ ఓ విజన్ సంస్థ వారి అనుబంధంతో ఈ వర్క్ షాప్‌ను నిర్వహించినట్లు తెలిపారు. ఈ వర్క్ షాప్ విజయవంతం చేసేందుకు కృషి చేసిన సంస్థ సిఈఓ గణేష్, ఆ సంస్థ ట్రైనర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆధునిక సాంకేతికతను నేర్చుకున్న ప్రతి ఒక్కరికి మంచి అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది

**– కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**
ముస్లింలందరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని పెద్దమార్కెట్ వద్ద ఉన్న జామియా మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందులో టీజీ భరత్ పాల్గొన్నారు. ముస్లిం పెద్దలకు పండ్లు తినిపించి రోజా ఉపవాస దీక్షను ఆయన విరమింపజేశారు. అనంతరం వారితో కలిసి టీజీ భరత్ ప్రార్థనలో పాల్గొన్నారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందన్నారు. కర్నూలు ప్రజలపై అల్లా దీవెనలు ఉండాలని తాను కోరుకుంటున్నట్లు టీజీ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్‌బాషా, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్సూర్‌అలీఖాన్, మైనార్టీ కమిటీ నగర అధ్యక్షుడు హమీద్, జనసేన అసెంబ్లీ ఇన్‌చార్జి అర్షద్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీజీ భరత్

# వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థలు విచ్ఛిన్నం

- రాష్ట్రంలో బైజూమ్ భారీ స్కాం - మద్యంలో రూ. కోట్లలో అవినీతి
- మైనార్టీల సంక్షేమానికి కృషి
- చంద్రబాబు సేవలు రాష్ట్రానికి అవసరం
- మైనార్టీల పథకాలకు తిలోదకాలు
- వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం
- మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించని ప్రభుత్వం
- సిఎఎకు ప్రభుత్వ మద్దతు
- విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీ ఇక్బాల్, మాజీ మంత్రి ఫరూక్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**
ఐదేళ్ళ వైసీపీ పాలనలో వ్యవస్థలు విచ్ఛిన్నం చేశారని ఎమ్మెల్సీ ఇక్బాల్ ఆరోపించారు. రాష్ట్రంలో బైజూమ్‌లో భారీ స్కాం ఉందన్నారు. మద్యంలో రూ. కోట్లలో అవినీతి జరుగుతుందన్నారు. మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిన వైసీపీలో ఇమడలేక బయటకు వచ్చానన్నారు. అనుభవజ్ఞుడైన చంద్రబాబు సేవలు రాష్ట్రానికి అవసరమన్నారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీల పథకాలకు తిలోదకాలు ఇచ్చిందన్నారు. వక్ఫ్ ఆస్తులకు రక్షణ కరవైందన్నారు. సిఎఎపై వైసీపీ ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారాలకు తెర లేపిందన్నారు. 2019లో సిఎఎకు అటు పార్లమెంట్‌లో ఇటు రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. ఎమ్మెల్సీగా రాజీనామ చేసిన ఇక్బాల్ శనివారం మాజీ మంత్రి ఫరూక్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ నంద్యాల సొంత జిల్లా అని కోవెలకుంట్లలో రెండు రోజుల్లో ఆత్మీయులతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. చంద్రబాబు వద్ద సెక్యూరిటి అధికారిగా పని చేశానని ఆ తర్వాత వైఎస్సార్ వద్ద పని చేశానని ఆ సమయంలో వైఎస్సార్‌సీపీలో ఎటువంటి షరతులు లేకుండా చేరానన్నారు. హిందూపురంలో వైసీపీ ఇన్‌చార్జి ఖాన్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సుముఖంగా లేకపోవడంతో అధిష్టానం అక్కడి నుంచి పోటీ చేయించిందన్నారు. 24 రోజుల్లో ఎన్నికల్లో పోటీ చేసే టీడీపీ అభ్యర్థిపై ఓడిపోయానన్నారు. తాను అడగకపోయినా ఇన్‌చార్జిగా ప్రకటించిందన్నారు. పార్టీల అధిష్టానాలు అవసరమయితే ఇన్‌చార్జిలను మార్చే వెసులుబాటు ఉంటుందన్నారు. హిందూపురంలో నన్ను మార్చే విధానం సరైంది కాదన్నారు. మైనార్టీల సంక్షేమాన్ని వైసీపీలో ఆశించానన్నారు. వక్ఫ్ బోర్డు స్పెషల్ ఆఫీసర్‌గా ఆస్తులను కాపాడిన విషయాన్ని గుర్తు చేశారు. పోలీసులకు మేలు జరుగలేదన్నారు. రూ. 20 విలువైన మద్యాన్ని రూ. 200 నుంచి రూ. 250 వరకు అమ్ముతున్నారన్నారు. కేంద్రం డిజిటల్ విధానాన్ని అవలంభిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాల్లో పేపర్ల మీద రూ. లక్షల్లో మద్యాన్ని అమ్ముతుందన్నారు. తెలంగాణ తరహాకు మించి మద్యంలో భారీ కుంభకోణానికి ప్రభుత్వం పాల్పడిందన్నారు. ఎమ్మెల్సీగా మూడు సంవత్సరాలు కాలపరిమితి ఉన్నా బయటకు రావాల్సి వచ్చిందన్నారు. రాజీనామాను మండలి చైర్మెన్ అమోదించాల్సి ఉందన్నారు. ప్రభుత్వంలో మైనార్టీలకు గౌరవం దిగజారిపోయిందన్నారు. సిఎఎపై తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఇటువంటి ప్రచారాలను సాగిస్తుందన్నారు. నంద్యాలలో ఫరూక్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. ఆయనను గెలిపిస్తే ఉపముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించాలని చంద్రబాబును కోరతామన్నారు. మాజీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇక్బాల్ సేవలను పార్టీ తప్పక ఉపయోగించుకుంటుందన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హాయాంలో ఉమ్మడి రాష్ట్రంలో మత కల్లోలాలు జరుగలేదన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు పాత్రను ఎవరూ కాదనలేరన్నారు. రాష్ట్రంలో మైనార్టీల కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించకుండా ఐదేళ్ళు ముస్లింలను ప్రభుత్వం మోసం చేసిందన్నారు. జగన్‌ను మైనార్టీలు నమ్మే పరిస్థితి లేదన్నారు. వైద్య రంగాన్ని పూర్తిగా విస్మరించారన్నారు. డాక్టర్ల కొరత, మందుల కొరత తీవ్రంగా ఉందన్నారు. 151 మంది ఎమ్మెల్యేలు గెలుపొందితే 50 శాతం ఎమ్మెల్యేల పేర్లు ముఖ్యమంత్రికి గుర్తు పెట్టుకునే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇక్బాల్, మాజీ మంత్రి ఫరూక్



రాజీనామ పత్రాలను ఎంపిడిఓకు అందిస్తున్న వాలంటీర్లు

## 15 మంది వాలంటీర్లు రాజీనామా

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**
ప్యాపిలి పట్టణంలోని 15 మంది వాలంటీర్లు ఎంపిడిఓ సాయిమనోహర్‌కు శనివారం వారి రాజీనామాల పత్రాలను స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అందజేశారు. సోమవారం మరింత మంది వాలంటీర్లు రాజీనామాలు చేసేందుకు అవకాశాలు ఉన్నాయని వైకాపా నాయకులు రఘునాథ్‌రెడ్డి తెలిపారు. వాలంటీర్ల రాజీనామా పత్రాలను ఎంపిడిఓ సాయిమనోహర్ ఆమోదించారు.

## సీఎం జగన్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

**జేసిఎస్ కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి**

ప్యాపిలి, మేజర్‌న్యూస్ః ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని జేసిఎస్ కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పిఆర్.పల్లి, బోయవాండ్లపల్లె గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి, మంత్రి బుగ్గన నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మంత్రి బుగ్గను మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఐఐసి డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, మండల వైకాపా కన్వీనర్ పోతుదొడ్డి కృష్ణమూర్తి, సింగిల్‌విండో అధ్యక్షుడు బోరెడ్డి రాము, ప్యాపిలి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజా మురళీకృష్ణ, నాయకులు వి.శ్రీనివాసరెడ్డి, సోమశేఖర్, జక్కలచెర్వు కొండయ్య, జంగం చంద్రశేఖర్, పర్వతం బ్రదర్స్, గండికోట చిన్న రామాంజీ, బోరెడ్డి కృష్ణారెడ్డి, బోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, శివ, పూజారి శ్రీను, రామూర్తి, జయరామయ్య, మండల వైకాపా యువజన నాయకులు, మండల వైకాపా సోషల్‌మీడియా కోకన్వీనర్ పిఆర్.పల్లె ప్రేమసాగర్‌రెడ్డి, నరసింహారెడ్డి, రాజారెడ్డి, నారాయణరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైకాపా నాయకులు

### పొన్నాపురంలో ప్రతి గడపలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

## శిల్పా రవిరెడ్డికి హారతులు ఇచ్చి ఆశీర్వదించిన మహిళలు

- ప్రతిపక్ష నాయకుల తీరుపై విమర్శలు సంధించిన శిల్పా రవిరెడ్డి

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :**
నంద్యాల మున్సిపాలిటి పరిధిలోని 19వ వార్డు పొన్నాపురంలో కౌన్సిలర్ పరుచూరి నారాయణమ్మ, వార్డు ఇన్‌చార్జి శ్రీరాములు ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి మాట్లాడుతూ పేదలపై టీడీపీ పెత్తందారుల అక్కసు ఇప్పుడే ఇలా ఉంటే పొరపాటున అధికారం చేపడితే పరిస్థితి ఏంటని, ప్రజలకు సేవలు అందించే వాలంటీర్ వ్యవస్థపై విషం కక్కుతున్న ప్రతిపక్షాల తీరు బాధాకరమన్నారు. నాడు నేడు ద్వారా నంద్యాల నియోజకవర్గంలో ఉన్న పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఏర్పాటు చేశామన్నారు. ప్రజల సమస్యల కోసం గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలను పరిష్కరించామన్నారు. గ్రామాలలో రైతులు సుదూర ప్రాంతాలకు వెళ్ళే అవసరం లేకుండా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే మిర్చి రైతులు గుంటూరుకు వెళ్లి అవసరం లేకుండా నంద్యాల టెక్కె మార్కెట్ యార్డు నందు మిర్చి యార్డు ఏర్పాటు చేశామన్నారు. నంద్యాలలో పేద ప్రజల కోసం శిల్పా సేవా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహి స్తే వాటిపై కూడా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఏనాడైనా పేద ప్రజల కోసం ఒక సేవా కార్యక్రమాన్ని కూడా నిర్వహించని తెలుగుదేశం నాయకులకు ప్రజల ఓట్లు కావాలి తప్ప ప్రజల కష్టాలు తీర్చలని లేదన్నారు. ఈ కార్యక్రమంలో బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపి ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్‌షావలి, రెండవ పట్టణ అధ్యక్షులు పున్నా శేషయ్య, జేసిఎస్ కన్వీనర్ దాల్‌మిల్లు అమీర్, వార్డు వైసీపీ నాయకులు నాగేశ్వరరెడ్డి, మధు గౌడ్, బండపల్లి మద్దిలేటి, ఎరుకలి కృష్ణ, రేవూరి లక్ష్మీదేవి, కాజా శ్రీనివాసులు, నాసరి సుంకన్న, బోడెన్న, రాజు, సుబ్బ, గోవిందరాజులు, తిరుపాలు, సంజన్న, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ప్రసాద్, గురువయ్య, బ్రహ్మం, నాసరి సుబ్బయ్య, పుల్లయ్య, శ్రీకాంత్, బలిజ పుల్లయ్య, నల్లబోతుల సుంకన్న, కత్తి మద్దిలేటి, మనోజ్, ఓబులేసు, దాసరి సుబ్బి, కరుణాకర్, సందీప్, నాగయ్య, లక్ష్మణ్, తిమ్మరాజు, అశోక్ , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డికి హారతులు ఇస్తున్న మహిళలు



-మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

# రక్షిత మంచినీటి పథకాలెనున్నా ఫలితాలు శూన్యం


వేసవి తీవ్రతతో నీటిజాడ కానరాని తుంగభద్రనది

మంత్రాలయం మేజర్‌న్యూస్‌:

మహిమాన్విత మంత్రాలయ పుణ్యక్షేత్రంలో చారిత్రక ప్రాశస్తి సంతరించుకొన్న జీవనదిగా తుంగభద్రనది ప్రవహిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ మండు వేసవిలో తుంగభద్రనది నీటి ప్రవాహం కరువై ఇసుకమేటలతో విలవిలలాడుతోంది. స్థానికులు నీటి సరఫరాకు ప్రత్యామ్నాయం లేక తీవ్రనీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు. తుంగభద్రనదిలో నీటిచుక్క కూడా కరువైంది. గతచరిత్రలో ఎన్నడూ లేనంతగా తుంగభద్ర నదిఎడారిగా మారింది.

ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి కోట్ల ఔదార్యం:-

1994వ సంవత్సరంలో మంత్రాలయం పుణ్యక్షేత్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అప్పటి సమైఖ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, దివంగతనేత కోట్ల విజయభాస్కరరెడ్డి మంత్రాలయం సమీపంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నదీతీరంలో నెథర్‌ల్యాండ్స్ అసిస్టెన్స్ ప్రోగ్రాం కింద ఫిల్టరు బెడ్స్ ఏర్పాటు చేయించారు. దీని నిర్వహణ బాధ్యతలను ఆర్‌డబ్ల్యూస్ (గ్రామీణ నీటి సరఫరా శాఖ)కు అప్పగించడం జరిగింది. ఇక్కడ శుద్ది చేసిన మంచినీటిని మంత్రాలయంతో పాటు మరో ఆరు గ్రామాలకు సరఫరా చేయడానికి నిర్ణయం జరిగింది.

ఫిల్టరు బెడ్స్ నిర్మాణాలు:- మంత్రాలయం సమీపంలోని తుంగభద్ర నది తీరంలో 1440 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం కలిగిన ఒక సెడిమెంటేషన్ ట్యాంకు ఏర్పాటు జరిగింది. దీనికి అదనంగా 360 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం కలిగిన నాలుగు ఫిల్టరు బెడ్స్ (ఇసుకతో కూడినవి) ఏర్పాటు చేశారు. తుంగభద్ర నది నుంచి పైపులైన్ ద్వారా 15 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటారు ఇంజను ద్వారా సెడిమెంటేషన్ ట్యాంకులోకి నీటిని విడదల చేసిన తర్వాత ఆ నీటిని నిర్ణయించిన మేరకు మంత్రాలయంతోపాటు చెట్నేపల్లి, మాధవరం, కలుదేవకుంట, ఇబ్రహీంపురం కొట్టాల, చిలకలడోణ, బూదూరు, వీ. తిమ్మాపురం తదితర గ్రామాలకు రక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు నిర్ణయించబడేది. వేసవి కాలంలో తుంగభద్ర నదిలో నీటి ప్రవాహం లేకపోతే అందుకు ప్రత్యామ్నాయంగా 2004 జనవరి 18వ తేదీన అప్పటి రాష్ట్ర పురపాలక శాఖామాత్యులు స్వర్గీయ బీవీ మోహనరెడ్డి రు 2.50 లక్షలతో గ్రామపంచాయతి నిర్వహణకై రెండు బోర్లు వేయించడం జరిగింది.

ఆర్‌డబ్ల్యూస్ అధికారుల నిర్వాకం:-

రాష్ట్రమంత్రి బీవీ మోహనరెడ్డి వేయించిన రెండు బోర్లను ఆర్‌డబ్ల్యూస్ అధికారులు ఆక్రమించి వాటికి మోటార్లు అమర్చి ఆనీటిని నేరుగా సెడ్మెంటేషన్ ట్యాంకుకు సరఫరా చేయడం మొదలు పెట్టారు. అదే విధంగా ఫిల్టరుబెడ్స్ సమీపంలో మరోరెండు బోర్లను ఏర్పాటుచేసి ఫ్లోరైడ్ కాంటెంటు కల్గిన ఈనీటిని ఫిల్టరుబెడ్స్‌కు సరఫరా చేయకుండా నేరుగా సెడ్మెంటేషన్ ట్యాంకుకు సరఫరా చేయడం ప్రారంభించారు. గత 30 యేళ్ళుగా ఇదే తంతు కొనసాగుతూ ఉంది.

గ్రామానికి అక్కరకు రాని శ్రీవ్యాసతీర్థ రక్షిత మంచినీటి పథకం:-

2009లో అక్టోబరులో తుంగభద్ర నది ఉగ్రరూపంతో తీరప్రాంతాలను అల్లకల్లోలం చేసింది. ఆ ఆపత్సమయంలో కర్నాటక రాష్ట్రం అప్పటి ముఖ్యమంత్రి యడ్యూరప్ప వరద తీవ్రతపై స్పందించి మంత్రాలయం శ్రీమఠానికి రు 10 కోట్లను కేటాయించడం జరిగింది. ఇందులో భాగంగా రు 5 కోట్లతో మంత్రాలయం గ్రామప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు కొండాపురం ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో శ్రీమఠం భూమిలో శ్రీవ్యాసతీర్థ రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీమఠం అప్పటి పీఠాధిపతులు పరమపూజ్య శ్రీసుయతీంద్రతీర్థుల ఆప్తకార్యదర్శి సుయమీంద్రాచార్యులు మంత్రాలయం సమీపంలోని కలుదేవకుంట గ్రామానికి సైతం శ్రీవ్యాసతీర్థ రక్షిత మంచినీటి పథకం నీటిని ఇవ్వడానికి నిర్ణయించారు. ఈ మేరకు మంత్రాలయం శ్రీవ్యాసతీర్థ రక్షిత పథకం నుంచి కలుదేవకుంట వరకు పైపులైన్ ఏర్పాటు చేసి ఆ గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకును ఏర్పాటు చేసింది. అయితే


కొద్దిపాటి నీటితో ఉన్న ఫిల్టరు బెడ్ ఛాంబరు

ఈపథకం లక్ష్యం దారిమళ్ళింది. దీంతో గ్రామస్తులకు ఈపథకం ఎండమావిలా మారింది.

సూగూరు సమ్మర్‌స్టోరేజి ట్యాంకు:- మంత్రాలయం, పరిసర గ్రామాల్లో వేసవిలో నీటిఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు సూగూరు సమీపంలో రు 8,49,18,680 లతో సమ్మర్ స్టోరేజి ట్యాంకును ఏర్పాటు చేసి తుంగభద్ర నదినుంచి ఎత్తిపోతల ద్వారా ఆట్యాంకును నింపడం జరిగేది. వేసవి తీవ్రత తో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండలు మండిపోతున్నాయి. వేసవి తీవ్రత రోజురోజుకూ తీవ్రతరం అవుతోంది. ఈతీవ్రతకు అనుగుణంగా మంచినీటిని ప్రజల అవసరాలకు అనుగుణంగా సరఫరా చేయడం జరిగేది. తర్వాత ఈస్కీం నిర్వహణ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి చేరింది. ఈకారణంగా నిర్వహణాలోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

-మంత్రాలయ పుణ్యక్షేత్రంలో తీవ్రమైన నీటిఎద్దడి
-ఎన్ఏపి స్కీంకు స్టాండ్‌బై ఇంజను కొనలేని దైన్యం
-అలంకార ప్రాయంగా ఓవర్‌హెడ్ ట్యాంకులు


తుంగభద్ర నది తీరంలో ఏర్పాటు చేసిన ఫిల్టరుబెడ్స్

గ్రామంలో బోర్లఏర్పాటు:-

మంత్రాలయంలో మంచినీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాలతో మంత్రాలయంలోని పలుకాలనీలలో మాజీసర్పంచు బోర్లు వేయించి వాటికి అనుబంధంగా మినిట్యాంకులను ఏర్పాటుచేసి బోర్లనీటిని ట్యాంకుల్లో నింపి సరఫరా చేయడం జరిగింది. భూగర్భజలాలు ఇంకిపోవడంతో బోర్లు పనిచేయడం మానేశాయి.

శాపగ్రస్తమైన ఎన్ఏపీ ఫిల్టర్‌బెడ్స్:-

ఎన్ఏపీ ఫిల్టర్‌బెడ్స్ నుంచి మంత్రాలయంతో పాటు మరో 11 గ్రామాలకు నీటి సరఫరా జరిగేది. అయితే ఇక్కడ ఉన్న ఒకేఒక్క మోటారు విద్యుత్ షార్టుసర్క్యూట్‌తో కాలిపోవడంతో ఎన్ఏపి ఫిల్టరు బెడ్స్ నీటి సరఫరా నిలిచిపోయింది. కేవలం ఒక్క స్టాండ్‌బై మోటారు లేకుండా పథకాన్ని నిర్వహిస్తూ అధికారులు ప్రజలకు తాగు, వాడుక నీటిని అందించడం జరుగుతోంది. ఒక్కో ప్రాంతానికి చెందిన మోటారు ఇంజను కాలిపోయినపుడు దీనికి ప్రత్యామ్నాయంగా మరో మోటారు ఇంజనును స్టాండ్‌బై కింద ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఎందుకు ఏర్పాటు చేయడంలేదో వారికే ఇది తెలియాలి. మోటారు ఇంజను రిపేరీ అవడానికి ఎన్ని రోజులు పడుతుందో అన్ని రోజులు ప్రజలకు నీటి సరఫరా ఉండదని చెప్పవచ్చు. మంత్రాలయంలో నీటిఎద్దడి నివారణకు ఏర్పాటు చేసిన ఓవర్‌హెడ్ ట్యాంకులు అలంకారప్రాయంగా మారాయి. తీవ్రతరమైన ఈమండు వేసవిలో గ్రామాల్లో తరచూ పర్యటించి నీటి ఎద్దడి స్థితిగతులు విచారించే తీరిక సంబంధిత అధికారులకు ఉన్నట్టులేదన్నది ప్రజల అభిప్రాయం. మంత్రాలయం సమీపంలో ప్రవహిస్తున్న తుంగభద్రనది నీటి జాడలేక ఎడారిని తలపిస్తోంది. మండు ఈ వేసవిలో భూగర్భ జలాలు ఇంకిపోయి బోర్లకు సైతం అందటం లేదు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేయగలిగితే స్థానిక ప్రజలకు మేలు చేసినట్లు అవుతుందని చెప్పవచ్చు.


కాలీగా ఉన్న మరో మూడు ఫిల్టరు బెడ్స్


మోటార్లు ఏర్పాటు చేసిన గది


ఫిల్టర్ చేయకుండా స్టోరేజి ట్యాంకులోకి వదలుతున్న తుంగభద్ర నది నీరు

# ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి అండగా నిలవండి

పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:

మే 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి అండగా నిలవాలని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని 7, 14వ వార్డుల నందు ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, తనయుడు కంగాటి రామ్మోహన్‌రెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులలోని ఇంటింటికి తిరుగుతూ గడిచిన ఐదేళ్ళ కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వైకాపాను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, బ్రహ్మగుండం క్షేత్రం చైర్మన్ బొమ్మన పెద్దిరెడ్డి, వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ముత్యాల శైలజ, జడ్పిటిసి సుంకన్న, కోఆప్షన్ మెంబర్ మాలిక్‌భాష, ఎస్.బోయినపల్లె నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, అనంతరెడ్డి, ఎంపిటిసిలు నాయకంటి చిట్టెమ్మ, దేవమ్మ, మండల వైకాపా నాయకులు శ్రీరామ్‌రెడ్డి, బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, ఎస్.పేరేముల సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, పట్టణ వైకాపా కన్వీనర్ వెంకట్‌నాయుడు, గట్టు ఆరీఫ్, ఆగస్టీన్, అనీల్‌రెడ్డి, వార్డు మెంబర్ చాకలి మధు, వెంకటేశ్వర్లు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మహిళను కోరుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

## వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి



అహోబిల స్వామికి వెండి కవచం అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :**

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి అంతిమ రోజులు దగ్గర పడ్డాయని నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల మండలం కానాల గ్రామంలో మాజీ సర్పంచు తులసమ్మ, విజయశేఖర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డిలతో పాటు 50 మంది నాయకులు చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటూ సర్వనాశనమయ్యాయని అన్నారు. పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్రం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని అన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లను ఎంపీ, ఎమ్మెల్యేకు వేసి కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## ధర్మాన్ని కాపాడుదాం

**నంద్యాల, మేజర్‌న్యూస్ :**

సనాతన ధర్మాన్ని కాపాడుదామని జగద్గురువు మద్వాచార్య మూల మహా సంస్థానం 1008వ ఉత్తరాధి మఠాధిపతి శ్రీ సత్యాత్మతీర్థ శ్రీపా స్వామి పేర్కొన్నారు. ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా బైర్మల్‌వీధిలోని ఉత్తరాధి మఠం వెంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో మూల విరాట్‌లకు అభిషేకాలు, తిరుమంజన సేవ, సిందూర అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన అహోబిలానికి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో సుదీంద్రాచార్యులు, రాఘవేంద్రాచార్యులు, వినయ్, దుర్గా ప్రసాద్, పవన్ శర్మలు పాల్గొన్నారు.

## బాబుతోనే నవ్యాంధ్రప్రదేశ్ సాధ్యం

### పత్తికొండ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ కేఈ.శ్యాంబాబు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః**

ఆంధ్రప్రదేశ్ నవ్యాంధ్రప్రదేశ్‌గా రూపుదిద్దుకోవాలంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడితోనే సాధ్యపడుతుందని పత్తికొండ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ కేఈ.శ్యాంబాబు అన్నారు. మండల పరిధిలోని ఎస్.బోయినపల్లె గ్రామంలో శనివారం బాబు ష్యూరిటీ....భవిష్యత్తుకు గ్యారంటీ, సూపర్ సిక్స్ ఎన్నికల ప్రచారాన్ని కేఈ.శ్యాంబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ టిడిపి అధిష్టానం ప్రకటించిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకం గురించి ప్రజలకు వివరించి, సైకిల్ గుర్తుపై ఓటు వేసి నియోజకవర్గ మెరుగైన అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు, ఎల్ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్, టిడిపి మండల అధ్యక్షుడు టి.బలరాంగౌడ్, బొమ్మన రమాకాంతరెడ్డి, పుల్లగుమ్మి నాగేశ్వర్‌రెడ్డి, సూదేపల్లి జయరాముడు, టిడిపి, జనసేన, బీజేపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని రైతును కోరుతున్న కేఈ.శ్యాంబాబు

దళిత కాలనీలో తాగునీటి సమస్యపై

# అధికారుల నిర్లక్ష్యం ఎందుకు?

– అధికారుల మాట పట్టించుకోని కింది స్థాయి ఉద్యోగి ...
– ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసుల డిమాండ్

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :**

మంత్రాలయం మండల పరిధిలోని బుధూరు ఎస్సీ కాలనీలో సుమారు 200కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారు. తాగునీటి కోసం చేతిపంపుపై ఆధారపడ్డారు. చేతిపంపు పైపులు లీక్ కావడంతో నీరు రాకపోవడంతో తాగునీటి కష్టాలు తప్పడం లేదు. కాలనీ వాసులు పొల్లాల వద్ద 2కి.మీ., వెళ్ళి ఇబ్బందులకు గురవుతున్నారు. బోరుకు మరమ్మత్తులు చేయించి సమస్యను పరిష్కరించాలని ఎంపిడిఓకు వినతిపత్రం అందించడం జరిగింది. ఎంపిడిఓ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి నూతన పైపులు, బోరుకు కావాల్సిన సామాగ్రి అందజేశారు. మెకానిక్ బోర్‌లో నూతన పైపులు వేసి మరమ్మత్తులు చేయాలని అధికారులు ఆదేశించినా కాలనీ వాసులు కోరినా, పట్టించుకోవడం లేదని మండి పడుతున్నారు. రేపు, మాపో అంటూ, కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. బోరు లేకపోవడంతో తాగునీటి కోసం నీటి కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బోరును బాగు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఉన్నతాధికారులు



పొల్లాల వద్ద నీటిని తెచ్చుకుంటున్న కాలనీవాసులు

కోరుతున్నారు. ఉద్యోగిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.



మరమ్మత్తులకు నోచుకోని చేతి పంపు బోరు, పైపులు



మరమ్మత్తులకు నోచుకోని చేతి పంపు బోరు, పైపులు

## స్వతంత్ర కౌన్సిలర్ శ్యామ్‌ను కలిసిన బైరెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**

నంద్యాల పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్యుడు, స్వతంత్ర కౌన్సిలర్ ఖండే శ్యామ్‌సుందర్ లాల్‌ను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. సార్వత్రిక ఎన్నికల్లో బైరెడ్డి శబరి పోటీ చేస్తుందని సహకరించాలని ఆయన కోరారు. త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయనకు శ్యామ్



సుబ్బగురుమూర్తిని పరామర్శిస్తున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి



బైరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్యామ్

తెలిపారు. తప్పని సరిగ్గా ఎన్నికల్లో పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మరో ఆర్యవైశ్య ప్రముఖుడు లగిశెట్టి సుబ్బగురుమూర్తిని బైరెడ్డి పరామర్శించారు. కొద్దిరోజుల క్రితం ఆయన ప్రమాదవశాత్తు క్రింద పడి గాయపడ్డ విషయాన్ని తెలుసుకున్న బైరెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయనతోపాటు విశ్వనాథ్‌రెడ్డి, రామ, ఆనంద్‌గురురాజీ, పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇంకెన్ని ప్రాణాలు బలిగొంటావ్ జగన్‌రెడ్డి...?

నంద్యాల జిల్లా బీసిసెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః**

రాష్ట్రంలో సిఎం జగన్‌రెడ్డి చేస్తున్న అరాచకాలకు అంతులేకుండా పోతుందని, అధికారం అడ్డంపెట్టుకొని బీసిల ప్రాణాలను బలి తీసుకోవడం దారుణమని ప్యాపిలి మాజీ ఎంపిపి ఆర్ఈ.రాఘవేంద్ర, నంద్యాల జిల్లా బీసిసెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జునలు అన్నారు. శనివారం స్థానిక బీసి సెల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పత్రికేయుల సమావేశంలో నంద్యాల జిల్లా బీసిసెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున మాట్లాడుతూ బీసిల ప్రాణాలు తీస్తున్న జగన్‌రెడ్డిని రాష్టం నుండి తరిమికొడతామన్నారు. జగన్‌రెడ్డి అరాచకాలలకు వంత పాడేందుకు నిరాకరించారని తోట చంద్రయ్య అనే బీసిని పట్టపగలు, నడిరోడ్డుపై పీకకోసి హతమార్చారన్నారు. నా బీసి, నా బీసి అంటూ బీసిల ప్రాణాలు తీస్తున్న జగన్‌రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టేందుకు పడే తొలి అడుగు బీసిలదే అవుతుందన్నారు. ఇంకెన్ని ప్రాణాలు బలిగొంటావ్ జగన్‌రెడ్డి, నీ రక్తదాహానికి ఇంకెంతమంది బీసిలు బలితీసుకుంటావ్ అంటూ ఆరోపించారు. పీకలు కోయడమే బీసి ఉద్దారణా, రాష్టంలో బీసిల హత్యలకు జగన్‌రెడ్డే కారణం, జగన్‌రెడ్డి ప్రోద్భలంతోనే బీసిలపై వైసిపి రడీల



సుబ్బగురుమూర్తిని పరామర్శిస్తున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

హత్యాకాండ, తోట చంద్రయ్యకు పీక కోసిస బీసి ద్రోహి జగన్‌రెడ్డి, అమర్‌నాథ్‌గౌడ్‌ని తగులబెట్టించిన బీసి ద్రోహి జగన్‌రెడ్డి, నేడు కమలాపురంలో బీసి నేత హత్యకు జగనే కారణమని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో బీసిల ఐక్యత ఏమిటో రుచి చూపిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసిసెల్ మండల అధ్యక్షుడు రామాంజినేయులు, బీసి నాయకులు రంగస్వామి, డాన్ శీను, కురువ భీమన్న, దొరపల్లె హరి, బోయ రంగస్వామి, మాధవ్‌లు పాల్గొన్నారు.

# విద్య, ఉద్యోగ సమాచారం




**స్టాఫ్ సెలక్షన్ కమిషన్‌లో 966 జూనియర్ ఇంజనీర్ పోస్టులు**

సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్, సెంట్రల్ పబ్లిక్ వర్స్క్ డిపార్ట్‌మెంట్, నేషనల్ టెక్నికల్ రిసెర్చ్ ఆర్గనైజేషన్, సెంట్రల్ వాటర్ కమిషన్ తదితర విభాగాలలో జూనియర్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి కేంద్ర ప్రభుత్వ సంస్థ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డిప్లొమా లేదా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలి. పేపర్-1, పేపర్-2 రాత పరీక్షలు, ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షల ఆధారంగా ఎంపిక ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం కాగా మార్చి 28 నుంచి ఏప్రిల్ 18 వరకు అప్లయ్ చేసుకోవచ్చు.

మొత్తం పోస్టులు : 966

పోస్టులు : జూనియర్ ఇంజినీర్

విభాగాలు : సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్, సెంట్రల్ పబ్లిక్ వర్స్క్ డిపార్ట్‌మెంట్, నేషనల్ టెక్నికల్ రిసెర్చ్ ఆర్గనైజేషన్, సెంట్రల్ వాటర్ కమిషన్ తదితరాలు.

అర్హతలు: డిప్లొమా లేదా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

వయస్సు : సీపీడబ్ల్యూడీ విభాగం పోస్టులకు- 32 ఏళ్లు, ఇతర పోస్టులకు 30 ఏళ్లు మించ కూడదు.

జీతం: రూ.35,400-రూ.1,12,400 వరకు ఉంటుంది.

ఎంపిక: పేపర్-1, పేపర్-2 రాత పరీక్షలు, ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షల ఆధారంగా ఎంపిక చేస్తారు.

Paper I Exam: Subjects:

General Intelligence & Reasoning

General Awareness

Part-A: General Engineering (Civil & Structural) OR Part-B: General Engineering (Electrical) OR Part-B: General Engineering (Mechanical)

Total Questions: 200, Maximum Marks: 200

Duration: 2 hours

Negative Marking: ¼ mark will be deducted for incorrect response.

Paper II Exam:Subjects:

Part-A: General Engineering (Civil & Structural) OR Part-B: General Engineering (Electrical) OR Part-B: General Engineering (Mechanical): 100 questions, 300 marks

Total Questions: 100, Maximum Marks: 300

Duration: 2 hours

Negative Marking: For each incorrect response 1 mark will be deducted.

తెలంగాణలో పరీక్షకేంద్రాలు: హైదరాబాద్, కరీంనగర్, వరంగల్.

ఏపీలో పరీక్షకేంద్రాలు: చీరాల,గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, కర్నూలు,రాజమండ్రి,తిరుపతి, విజయవాడ,విశాఖపట్నం, విజయనగరం

దరఖాస్తు ఫీజు: రూ.100

దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తులకు చివరి తేదీ: ఏప్రిల్ 18

వెబ్‌సైట్ : https://ssc.nic.in/

**యూజీ కోర్సులకు కామన్ కౌన్సెలింగ్!**

ఇంజినీరింగ్ కోర్సులకు కామన్ కౌన్సెలింగ్ నిర్వహించినట్టుగానే సీయూఈటీ స్కోర్ ఆధారంగా వివిధ వర్సిటీల్లోని అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు కామన్ కౌన్సెలింగ్‌ను చేపట్టే అంశాన్ని యూజీసీ పరిశీలిస్తున్నది. దీనిపై దేశంలోని వివిధ వర్సిటీల అధికారులతో ఓ కమిటీని ఏర్పాటుచేసినట్టు యూజీసీ వర్గాలు తెలిపాయి. పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా తొలుత దీనిని ఐదు వర్సిటీల్లో చేపట్టే ఆలోచన ఉందని, ఎప్పట్నుంచి అమల్లోకి వస్తుందన్నది కమిటీ నిర్ణయిస్తుందని పేర్కొన్నాయి. 'ప్రస్తుతం వివిధ వర్సిటీల్లో యూజీ కోర్సుల కౌన్సెలింగ్ వేరు వేరుగా ఉంది. దీని స్థానంలో సింగిల్ విండో విధానం తీసుకురావాలని ఆలోచిస్తున్నారు. దీనితో ఒకే ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా వివిధ వర్సిటీలకు దరఖాస్తులు చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర వర్సిటీల్లో యూజీ కోర్సుల అడ్మిషన్లకు 'సీయూఈటీ' స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు.

**బీసీసీఎల్‌లో మెడికల్ స్పెషలిస్ట్ పోస్టులు**

జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్ అండ్ అబ్‌స్టైటషియన్, ఆర్థోపెడిషియన్, పీడియాట్రిషియన్, సైకియాట్రిస్ట్, పాథాలజిస్ట్, డెర్మటాలజిస్ట్ తదితర విభాగాలలో సీనియర్ మెడికల్ స్పెషలిస్ట్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి కోల్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన జార్కండ్‌లోని భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ (బీసీసీఎల్) ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగాల్లో ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభంకాగా.. ఏప్రిల్ 11 వరకు అప్లయ్ చేసుకోవచ్చు.




మొత్తం పోస్టులు : 37

అర్హతలు : సంబంధిత విభాగాల్లో ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

విభాగాలు: జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్ అండ్ అబ్‌స్టైటీషియన్, ఆర్థోపెడిషియన్, పీడియాట్రిషియన్, సైకియాట్రిస్ట్, పాథాలజిస్ట్, డెర్మటాలజిస్ట్ తదితరాలు.

వయస్సు : పోస్టులను బట్టి 35 నుంచి 42 ఏండ్ల మధ్య ఉండాలి.

జీతం: పోస్టులను బట్టి రూ. 60,000 నుంచి రూ. 2,00,000.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా.

చిరునామా: డిప్యూటీ GM/HOD (EE), భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్., ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్‌మెంట్ దగ్గర, కళ్యాణ్ భవన్, కళ్యాణ్ నగర్, ధన్‌బాద్, జార్కండ్.

దరఖాస్తు చివరి తేదీ: ఏప్రిల్ 11,2024

వెబ్‌సైట్ : https://bccl.in/

**కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో 147 స్పెషలిస్ట్, సైంటిస్ట్ పోస్టులు**

మెకానికల్, ఫిజికల్ ఆంత్రోపాలజీ, అనస్థీషియాలజీ, నియోనాటాలజీ, న్యూరాలజీ, ఫిజికల్ మెడిసిన్, రిహాబిలిటేషన్ తదితర విభాగాలలో సైంటిస్ట్-బి, ఆంత్రోపాలజిస్ట్, స్పెషలిస్ట్ గ్రేడ్-III, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టుల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి. దరఖాస్తు ప్రక్రియ మార్చి 23 నుంచి మొదలుకాగా.. ఏప్రిల్ 11 వరకు అప్లయ్ చేసుకోవచ్చు. రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ తదితరాల ద్వారా అభర్థుల ఎంపిక ఉంటుంది.

మొత్తం పోస్టులు : 147

విభాగాలు : మెకానికల్, ఫిజికల్ ఆంత్రోపాలజీ, అనస్థీషియాలజీ, నియోనాటాలజీ, న్యూరాలజీ, ఫిజికల్ మెడిసిన్, రిహాబిలిటేషన్ తదితరాలు.

అర్హతలు : సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

ఎంపిక : రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ

దరఖాస్తు ప్రారంభ తేదీ : మార్చి 23

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఏప్రిల్ 11

వెబ్‌సైట్ : upsc.gov.in

**కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాలకు షెడ్యూల్..**

2024-25 ఏడాదికి గాను ఒకటో తరగతిలో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల చేశారు. ఒక్కసారి ప్రవేశం లభిస్తే 11వ తరగతి వరకు చదవవచ్చు. ఒకటో తర గతిలో ప్రవేశాలకు సంబంధించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభమైంది. ఏప్రిల్ 15 సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒకటో తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే చిన్నారుల వయసు మార్చి 31 నాటికి ఆరేళ్లు పూర్తి కావాల్సి ఉంటుంది.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి వారి వారి ప్రయారిటీ ఆధారంగా సీట్లను కేటాయిస్తారు. వీటిలో మొదటగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానికులు ఇలా ప్రయారిటీలను నిర్ణయిస్తారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి తొలి ప్రొవిజినల్ లిస్ట్‌ను ఏప్రిల్ 19న విడుదల చేస్తారు.మొదటి లిస్ట్ ఆధారంగా మిగిలిన ఖాళీలను బట్టి రెండో ప్రొవిజినల్ జాబితాను ఏప్రిల్ 29న, మూడో ప్రొవిజినల్ జాబితాను మే 8న విడుదల చేయనున్నారు.

**ఓపెన్ స్కూల్ బీఈడీ కోర్సులకు టెట్ , డీఎస్సీకి అర్హత లేదు**

ఓపెన్ స్కూల్ విధానంలో బీఈడీ కోర్సులు చేసిన వారికి ఉపాధ్యాయ నియామక పరీక్ష రాసే అవకాశం ఉండదని అధికారవర్గాలు స్పష్టం చేశాయి. వీళ్లు గతంలో నిర్వహించిన టెట్ పరీక్షలో అర్హత సాధించినప్పటికీ డీఎస్సీకి దరఖాస్తు చేసుకోవడానికి అనుమతి నిరాకరించాలని నిర్ణయించారు. తాజాగా జరిగిన విద్యాశాఖ సమీక్ష సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా ఉత్తర్వులు ఇవ్వనున్నారు. విద్యాశాఖ తాజా నిర్ణయంతో దాదాపు 25 వేల మంది అభ్యర్డులు డీఎస్సీకి దూరమయ్యే అవకాశం ఉంది.

తెలంగాణ రాష్ట్రంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ గతంలో ఇంటర్ ఉత్తీర్ణత పొందిన వారికి డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కింద సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించింది. వీటిని రెగ్యులర్ డీఎడ్ కోర్సులతో సమానంగా భావిస్తారని అప్పట్లో ప్రచారం చేశారు. ఓపెన్ స్కూల్ అర్హతతో అభ్యర్థులు ఇంతకాలం రాష్ట్రంలో నిర్వహించిన టెట్ పరీక్షలకు పలుమార్లు హాజరయ్యారు కూడా. టెట్ దరఖాస్తు ఫాంలో అర్హత కాలంలో డీఎడ్‌కు బదులు 'ఇతరులు'అనే కాలంతో వీళ్లు దరఖాస్తు చేసుకునే వాళ్లు. కానీ ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరిలో



కీలక తీర్పు వెలువరించింది. రెగ్యులర్ డీఎడ్‌తో ఓపెన్ డీఎడ్ కోర్స్ సమానం కాదని స్పష్టం చేసింది.

**గత 3 నెలల్లో భర్తీ చేసిన ఉద్యోగాల్లో 4,590 పోస్టులు ఖాళీ!**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తున్న ఉద్యోగాల్లో భారీగా బ్యాక్‌లాగ్ పోస్టులు మిగిలిపోతున్నాయి. ఒకే సమయంలో భారీగా ఉద్యోగ ఖాళీలకు నోటిఫికేషన్లు, భర్తీ ప్రక్రియలు చేపడుతుండటంతో అర్హత ఉన్న అధిక మంది అన్ని పోస్టులకు దరఖాస్తు చేసుకుంటున్నారు. పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న చాలా మంది అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలకు ఎంపిక అవుతున్నారు. వాటిలో ఒక పోస్టును ఎంచుకోవడంతో మిగతా ఉద్యోగాలు ఖాళీగా మిగిలిపోతున్నాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా గణనీయ సంఖ్యలో ఉద్యోగాలు భర్తీ కాకుం డానే మిగిలిపోతున్నాయి. ఉద్యోగ నియామక సంస్థల మధ్య సరైన సమన్వయం కొరవడడం, అన్ని కేటగిరీల్లో ఉద్యోగాల కౌన్సెలింగ్‌ను ఒకే సమయంలో నిర్వహించడం వంటివి కారణాల రిత్యా ఈ పరిస్థితి నెలకొంది. ఒకటికి మించి ఉద్యోగాలకు ఎంపికైనవారు ఒకటిని ఎంచుకుని మిగిలిన వాటిని వదులుకుంటే మెరిట్‌లో తర్వాత అభ్యర్థులకు ఆ పోస్టులను కేటాయించే పరిస్థితి (రిలిక్విష్ మెంట్) లేకపోవడం సమస్యకు ప్రధాన కారణం. ఇలా పలు కారణాలతో మిగిలిపోయిన పోస్టులకు మళ్లీ కొత్త నోటిఫికేషన్ జారీ ఇచ్చి భర్తీ చేపట్టాల్సి వస్తోంది. రాష్ట్రం లో ఇటీవల భర్తీ చేసిన గురుకుల టీచర్ పోస్టులు, పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు, స్టాఫ్ నర్స్ పోస్టులు, మెడికల్ ఆఫీసర్ పోస్టులు వంటి పలు పోస్టుల్లో దాదాపు 10 శాతానికిపైగా ఇలా మిగిలిపోయాయి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత మూడు నెలల్లో వివిధ ప్రభుత్వ శాఖల్లో 33 వేల ఉద్యోగాల భర్తీ చేపట్టింది. వీటిల్లో 4,590 ఉద్యోగాలు మిగిలిపోయాయి. గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు 8,820 ఉద్యోగాల భర్తీ చేపట్టగా వాటిల్లో 1,810 ఉద్యోగాలు భర్తీ కాకుండా మిగిలిపోయాయి. పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు 15,644 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేపట్టగా.. అందులో దాదాపు 2వేల ఉద్యోగాలు మిగిలాయి. మెడికల్ అండ్ హెల్త్ సర్వీ సెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు పరిస్థితి కూడా ఇలాగే ఉంది. 7000 స్టాఫ్ నర్సు పోస్టుల్లో 1150 మెడికల్ ఆఫీసర్ ఉద్యోగాలను భర్తీ చేయాలి. వీటిల్లో కూడా 780ఉద్యోగాలు భర్తీకాకుండానే మిగిలిపోయాయి.

**తెలంగాణ టెట్ 2024కు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం.**

తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (మార్చి) 2024 నిర్వహణకు రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేయగా మార్చి 27 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తు లింక్ అందుబాటులోకి వచ్చింది. ఏప్రిల్ 10వ తేదీ వరకు దరఖాస్తులకు గడువు ఉంది. ఇక మే 20 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ నిర్వహిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షను నిర్వహిస్తారు. టెట్‌లో కనీస అర్హత మార్కులు సాధించిన వారు టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) రాసేందుకు అర్హులు. టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. టీఆర్‌టీలో 80 శాతం మార్కులకు పరీక్ష నిర్వ హించి మిగిలిన 20 శాతం మార్కులను టెట్ నుంచి తీసుకుని తుది ర్యాంకు నిర్ణయిస్తారు.

టెట్ పరీక్ష మొత్తం 2 పేపర్లకు ఉంటుంది. పేపర్-1కు దరఖాస్తు చేసు కునే అభ్యర్థులు డీఈడీలో అర్హత సాధించి ఉండాలి. ఇంటర్‌లో జనరల్ అభ్యర్థు లు 50 శాతం, ఇతరులు 45శాతం మార్కులు తప్పని సరిగా సాధించి ఉండాలి. టెట్ పేపర్-2కి దరఖాస్తు చేసుకునే అభ్యర్డులు డిగ్రీ, బీఈడీలో కనీస అర్హత మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలి. డిగ్రీలో జనరల్ అభ్యర్థులు 50శాతం, ఇతరులకు 45శాతం మార్కులు సాధించి ఉండాలి. ఆన్‌లైన్ దరఖాస్తు సమయంలో ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. రెండు పేపర్లు రాస్తే రూ.2,000, మూడు పేపర్లకు రాస్తే రూ.3000 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. టెట్ ఒక్కో పేపర్ 150 మార్కులకు పరీక్ష ఉంటుంది. జనరల్ కేటగిరీలో 90 మార్కులు, బీసీలో 75మార్కులు, ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు 60 మార్కులు సాధిస్తే టెట్ అర్హత పొందొచ్చు. పేపర్-1 పరీక్ష ఉదయం 9 గంటల నుంచి 11.30 వరకు, పేపర్-2 పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు ఉంటుంది.

**ఏపీ డీఎస్సీ పరీక్షలు వాయిదా..**

ఏపీ డీఎస్సీ పరీక్షలు వాయిదా పడ్డాయి. ఎన్నికల కోడ్ ఉండటంతో డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని ఏపీ సీఈసీ ముఖేశ్‌కుమార్ మీనా ఆదేశించారు. అలాగే టెట్ ఫలితాలను కూడా ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాతనే ప్రకటించాలని సూచించారు.

# పసుపు సైనికులు సైకిల్ స్పీడు పెంచాలి - నారా భువనేశ్వరి

- రౌడీల రాజ్యం వైసీపీ నైజం
- పసుపు దళంతో జనసంద్రమైన నాగలూటి
- కార్యకర్తల్లో ఉత్తేజం నింపిన నారా భువనేశ్వరి
- నిజం గెలవాలిలో నారా భువనేశ్వరి



నివాళులు అర్పిస్తున్న నారా భువనేశ్వరి

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండల కేంద్రమైన నాగలూటి గ్రామంలో నిజం గెలవాలి సభలో పసుపు సైనికులు సైకిల్ వేగం పెంచాలని అడ్డు వచ్చినవారిని తొక్కుకుంటూ మనం కూడా ముందుకు వెళ్ళాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు వైసీపీ ప్రభుత్వం అక్రమ అరెస్టుతో తీవ్ర మనస్థాపం చెంది రాష్ట్ర వ్యాప్తంగా మరణించిన కుటుంబాలను నిజం గెలవాలి అనే కార్యక్రమంలో భాగంగా నాగలూటి గ్రామంలో చిన్న మాసూం సాహెబ్ అనే టీడీపీ కార్యకర్త గుండె పోటుతో మరణించాడు. అతని కుటుంబాన్ని ఆమె పరామర్శించింది. చిన్న మాసూం సాహెబ్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి అతని చిత్ర పటానికి నివాళులు అర్పించింది. అనంతరం పార్టీ అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చింది. ఆ కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేసి అనంతరం నారా భువనేశ్వరి మాట్లాడుతూ వైసీపీ పాలనలో గంజాయి, డ్రగ్సులోనే దేశంలోనే నెంబర్‌వన్‌గా రాష్ట్రాన్ని తీసుకొచ్చిన ఘనత జగన్‌దేనని వైసీపీలో రౌడీల రాజ్యం వైసీపీ దుర్మార్గుల పాలనలో ప్రజలను వైసీపీ దుర్మార్గులు ఏమి చేస్తారోనని భయపడుతున్నారు. టీడీపీ ప్రభుత్వ వస్తే కార్యకర్తలకు అండగా చంద్రబాబు, లోకేష్ ఉన్నారని పింఛన్ వైఫల్యం కూడా వైసీపీ ప్రభుత్వముది అయితే చంద్రబాబుపై రుద్దుతున్నారని అన్నారు. రాయలసీమను సస్యశ్యామలం చేసింది తెలుగుగంగ ప్రాజెక్టుతోనేనని ఆమె గుర్తు చేశారు. ఎన్‌టిఆర్ పార్టీ పెడితే చంద్రబాబు అహర్నిశలు కృషి చేసి పార్టీని ముందుకు తీసుకొస్తున్నాడని ఆయన పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెంది అనేక కంపెనీలు పెట్టుబడులు తెచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరికేలా చేశారని జగన్ వచ్చాక గంజాయి డ్రగ్స్ కేంద్రంగా మార్చారని ఇసుక మాఫియా, భూకబ్జాలతో నిన్న నందికొట్కూరులో ఒక ముస్లిం మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించి ఆమె బురఖాను చించి చెప్పులతో కొట్టడం ఎంత వరకు సమంజసం అని ఆమె మండిపడ్డారు.



నాగలూటి సభలో నారా భువనేశ్వరి

దాదాపు 10 మంది ముస్లిం మహిళలపై అత్యాచారాలు జరిగాయని ఇది వైసీపీ సాధించిన ఘనత అని ఆమె విమర్శించారు. అంతేకాకుండా ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య, చంద్రయ్య మరియు నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబాలు ఆత్మహత్యకు వైసీపీ దుర్మార్గులే కారణమని అన్నారు. ఆ దుర్మార్గులను తొక్కుకుంటూ ముందుకు వెళ్ళాలని టీడీపీ కార్యకర్తలు ఏకం కావాలని తెలుగుదేశం పార్టీని భుజాన వేసుకొని మోస్తున్నది పసుపు సైనికులేనని పసుపు దళం అంతా ఏకమై వైసీపీ దుర్మార్గులను చరమగీతం పాడాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నందికోట్కూరు,పాణ్యం నియోజకవర్గఅభ్యర్థి గిత్తా జయసూర్య, గౌరుచరితారెడ్డి, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి వారిని గెలిపించాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంఛార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికోట్కూరు నియోజకవర్గం తెలుగుదేశం ఇంఛార్జి గౌరు వెంకటరెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, జూపాడుబంగ్లా కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు, గుండం రమణారెడ్డి నందికోట్కూరు అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, చెరుకుచెర్ల రఘురామయ్య, రామతులసమ్మ, బాబుల్‌సా, నాగలూటి టీడీపీ నాయకుడు సంపంగి రవీంద్రబాబు, రమణారెడ్డి, రామలింగేశ్వరెడ్డి, కురువ గోకారి, వంగాళ శివరామిరెడ్డి, రాష్ట్ర తెలుగు దేశం యుజన విభాగం నాయకుడు ఎరబం ప్రమోద్‌రెడ్డి, మండ్లెం మోహన్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి,గిరిశ్వరరెడ్డి, ఐటీడీపీ కన్వీనర్‌లు ఇంతియాజ్‌బాషా, నాగరాజు తదితర టీడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఈ నాయకుల కంటే వందరెట్లు బాగా పనిచేస్తా

- కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ - టిడిపిలో చేరిన తిలక్ నగర్ వాసులు



మాట్లాడుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ.భరత్

**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఇప్పుడు ఉన్న నాయకుల కంటే వంద రేట్లు తాను బాగా పనిచేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 42వ వార్డు పరిధిలోని తిలక్ నగర్‌లో మహేష్, విజయ్, శ్రీనివాసులు, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ అభ్యర్థి నాగరాజు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలులోని అన్ని వార్డుల్లో టీడీపీ పూర్తిస్థాయిలో బలోపేతం అవుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో ఒక్క రూపాయి చేసి.. 99 రూపాయలు పబ్లిసిటీ చేసుకుంటారని చెప్పారు. సరైన ప్రభుత్వం, సరైన నాయకుడు ఉంటే ఇబ్బందులు లేకుండా పరిపాలన సాగిస్తారని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం ఇప్పుడు ఉన్న కష్టాల నుంచి గట్టేక్కుతుందని తెలిపారు. కర్నూలుకు తనను ఎమ్మెల్యే చేస్తే.. ప్రజల కష్టాలన్నీ తీర్చేందుకు బాధ్యతగా పనిచేస్తానన్నారు. ప్రస్తుతం ప్రజలు అందరూ ఎదుర్కొంటున్న నీళ్ల సమస్యను తన ఐదేళ్ల పాలనలో శాశ్వతంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బ్రహ్మాండమైన సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ప్రజలందరూ ప్రస్తుతం ఏం జరుగుతుందో గమనించాలని తెలుగుదేశం వస్తేనే ప్రజలకు బానిస బతుకుల నుంచి విముక్తి కలుగుతుందన్నారు. మే 13వ తేదీన ప్రజలందరూ తరలివచ్చి ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వలీ, తిమ్మారెడ్డి, హరి, మధు యాదవ్, ఫయాజ్, శ్రీను, తెలుగు నరసింహ, జనసేన ఇంఛార్జ్ అర్షద్, రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, బీజేపీ నాయకులు సూర్యప్రకాష్, బూత్ ఇంఛార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య@44

- భానుడి భగభగలతో నగర వీధులు ఖాళీ - దేశంలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదు
- గత ఐదురోజులుగా విలవిలలాడుతున్న ప్రజలు



నిర్మానుషంగా మారిన నగర వీధులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరం శనివారం భానుడు భగభగలు 44.4డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దేశంలో అత్యంత ఉష్ణోగ్రత నమోదైన ప్రాంతంగా కర్నూలు నగరం నిలిచింది. గత ఐదురోజులుగా 42డిగ్రీల నుంచి 44.4 వరకు చేరుకుంది. దీంతో వేడిగాలులతో నగర ప్రజలు ఉక్కపోతకు గురయ్యారు. దీంతో నగర వీధులు నిర్మానుషంగా మారిపోయాయి. ఉదయం 9గంటల తర్వాత బయటకు రావాలంటే ప్రజలు జంకుతున్నారు. గత పదిరోజుల్లో నమోదైన ఉష్ణోగ్రత వివరాలు ఇలా ఉన్నాయి. 40.9, 41.9, 42.3, 41.1, 40.7, 42.5, 42,7, 43,2. 43,5, 44.4 ఉష్ణోగ్రతలు నమోదైంది.



# అభివృద్ధి ఎక్కడో చూపిస్తా.. వస్తారా..

**కోట్లకు మంత్రి బుగ్గన చాలెంజ్...**
**ఎంతమందైనా రండి ఏసీ కార్లలో తిప్పి మరి చూపిస్తా**
**లద్దగిరికి రోడ్డు వేసుకోలేదు..**
**మీరా మాట్లాడేది ...**
**వినేవాడు పిచ్చోడైతే చెప్పేవాడు ప్రకాశ్ రెడ్డి ..**
**నేను వ్యాపారం చేస్తే మీరు సంఘ సేవ చేశారా..**
**నా ఓటమి మీ లక్ష్యమా... అది అవదు..**
**72 ఏళ్ల వయసులో కూడా తండ్రి బొమ్మతో పరిచయమా..**
**నాకు మీతో పోలికేంటి ..**
**కింది స్థాయి నుంచి పైకి ఎదిగా..**
**ఏం చేశారో ఏం చేస్తారో చెప్పండి..**
**అర్థం లేని ఆరోపణలతో పెద్దాయన ఆత్మ క్షోభిస్తుంది..**
**కోట్ల విమర్శలపై మంత్రి బుగ్గన కౌంటర్ ఎటాక్**

**డోన్,మేజర్ న్యూస్ :** డోన్‌లో అభివృద్ధి ఎక్కడ అంటూ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య చేసిన వ్యాఖ్యలపై ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తనదైన శైలిలో కౌంటర్ ఎటాక్ కు దిగారు. అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపిస్తా వస్తారా అంటూ ఛాలెంజ్ చేశారు. ఎంతమందైనా రండి ఏసీ కార్లలో తిప్పి మరి చూపిస్తా చూడ్డానికి వారంపడుతుందంటూ ఘాటుగా స్పందించారు. శనివారం పట్టణంలోని స్థానిక మంత్రి స్వగృహం ఎదుట పార్క్‌లో మంత్రి బుగ్గన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత ఊరు లద్దగిరికి కూడా రోడ్డు వేసుకోవాలని మీరా నన్ను మాట్లాడేది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం అనేది ఒక బతుకు తెరువు అని నేను వ్యాపారాలు చేస్తే హైదరాబాదులో మీరు చేసింది సంఘసేవ నా అంటూ వ్యంగాస్త్రాలు విసిరారు. గ్రామ సర్పంచి నుంచి ఆర్థిక మంత్రిగా కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు రాజకీయాలు చూసిన నాతో తండ్రి సీఎంగా ఉండి సెక్రటేరియట్ మొత్తం దిగివస్తే బై ఎలక్షన్‌లో ఎంపీ అయినా మీకు పోలిక ఏంటని ఎద్దేవా చేశారు. 72 ఏళ్ళ వయసులో కూడా తండ్రి బొమ్మతో పరిచయం చేసుకోవడం కోట్లకి చెల్లిందని ఎద్దేవా చేశారు మీరు ఏం చేశారో ఏం చేస్తారో చెప్పమంటే బుగ్గన ఓటమే తమ లక్ష్యమని అంటున్నారని అది జరగని పని అని అన్నారు. డోన్‌కు గాజులదిన్నె నుంచి మంచినీరు అందించిన ఘనత వైయస్సార్ దేనిని స్పష్టం చేశారు. కోట్ల కుటుంబానికి కాంగ్రెస్ ,వై ఎస్ లు ఎంతో మేలు చేశారని అయితే వారు పెద్దాయనకు రాజకీయ శత్రువైన టిడిపి నుంచి పోటీ చేయడం ఏంటి అని ప్రశ్నించారు. రైల్వే మంత్రిగా ఉండి కర్నూలుకు కోచ్ ఫ్యాక్టరీ కాదు కదా డబ్బాల ఫ్యాక్టరీ కూడా తెలియక పోయారని ఎద్దేవా చేశారు. డోన్ లో నిర్మించిన ఫ్లైఓవర్ పొడవు ఎందుకు పెరిగిందో పట్టణ ప్రజలకు అందరికీ తెలుసు అన్నారు. గుండాల గుడి కోసం ప్రజలతో మూడు లక్షల డబ్బులు తీసుకొని వడ్డీ లేకుండా తిరిగి ఇచ్చినది మీరు కాదా అని ప్రశ్నించారు.మీసొంత అడ్రస్ మీకైనా తెలుసా కర్నూలు ఎంపీ ఎమ్మిగనూరు ఆదోని ఆలూరు ఎక్కడ స్థానం లేకుంటే డోన్ నుంచి పోటీకి వచ్చారని డోన్ ప్రజలతో ఆషామాషీగా ఉండదని అన్నారు.పులివెందుల తర్వాత అభివృద్ధి జరిగింది డోన్‌లోనే అని రాష్ట్రమంతా చెబుతుంటే మీరు మాత్రం ఎక్కడ అభివృద్ధి అనడం హాస్యాస్పదం అన్నారు. ఎన్నికల్లో ఓడిపోయి మూడుసార్లు కోట్లకు బుగ్గ పగిలిందని అన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తలకు వస్తున్న బెదిరింపు కాల్స్ పై కూడా మంత్రి బుగ్గన వ్యంగంగా స్పందించారు. వైసీపీని వీడుతున్న నాయకులు కార్యకర్తల పై స్పందించిన బుగ్గన అసంతృప్త వాదులు వెళ్తుంటారు సంతృప్తి చెందినవారు వచ్చేవారం ఇచ్చే వస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ సప్తశైలా రాజేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ ఆర్ ఈ రాజవర్ధన్ కౌన్సిలర్లు టీఈ దినేష్ గౌడ్ మహేశ్వర రెడ్డి మల్లికార్జున రెడ్డి నాగేంద్ర మిట్ట ఉమామహేశ్వరి మేకల విమల సోమేశ్ యాదవ్ ఓబులాపురం మదన్ కొండపేట సతీష్ బోయ మహేంద్ర నాయుడు రాజా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి